18 వ వసంతంలోకి

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 20 సెప్టెంబర్ 2024 పేజీలు 10







# విద్యా ప్రమాణాలు పెంచడమే లక్ష్యం కావాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః విద్యా ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా బాధ్యత యుతంగా పనిచేసి హైదరాబాద్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్‌కు సూచించారు. గురువారం హైదరాబాద్ డి.ఈ.ఓ. కార్యాలయంలో సి.ఆర్.పి. ఎస్.,సూపరింటెండెంట్స్, సెక్టోరల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లు జాబ్ చార్ట్ ప్రకారం పనిచేసి హైదరాబాద్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. విద్యా ప్రమాణాలు పెంచేవిధంగా సిఆర్‌పిఎస్ లక్ష్యాలు నిర్దేశించుకుని బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. గతంలో హైదరాబాద్ జిల్లాలోని పాఠశాలల్లో హాజరు శాతం 50శాతం కన్నా తక్కువగా ఉండేదని హాజరు శాతం పెంచేందుకు ప్రత్యేక అధికారులను నియమించడంతో పాటు హాజరు శాతం పెంచిన ప్రధానోపాధ్యాయుతో కాఫీ విత్ కలెక్టర్ కార్యక్రమంతో ఫేస్ రిగగ్నైజేషన్ సిస్టంలో 67.65శాతం హాజరు పెరగడంతో రాష్ట్రంలో హైదరా బాద్ జిల్లా ద్వితీయ స్థానం సాధించడం జరిగిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలకల్పనకోసం ప్రభుత్వం జిల్లాకు రూ.24కోట్ల నిధులను కేటాయించడంతో పాఠశాలల్లో పనులు పూర్తి అయిన సంబంధించిన బిల్లులు రూ.12కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. ఈసమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి ఆర్. రోహిణి, అసిస్టెంట్ డైరెక్టర్ నరసింహారెడ్డి,పెట్రోల్ ఆఫీసర్ రజిత,అసిస్టెంట్ సెక్టర్ ఆఫీసర్ పృధ్వీ,సి.ఆర్.పి.ఎస్. అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### రాహుల్ గాంధీ వదిలిన

# బీసీ బాణాన్ని

## పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : "రాహుల్ గాంధీ వదిలిన బీసీ బాణాన్ని నేను,సోనియాగాంధీ ఫంపిన సందేశాన్ని,ఖర్గే పంపిన సైనికుణ్ణి నేను" - అని నూతన పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌పేర్కొన్నారు. రవీంద్రభారతిలో తెలంగాణ కాంగ్రెప్ పార్టీ అధ్యక్షునిగా ఎన్నికైన మహేశ్‌కుమార్ గౌడ్‌కు బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఘనసన్మానం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మాజీ రాజ్యసభ సభ్యుడు, సీనియర్ కాంగ్రెస్‌నేత హనుమంతరావు సమన్వయం చేసారు. అగ్రవర్ణాలకు ధీటుగా కులగణన చేయాలని రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా పాదయాత్ర చేసారని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. కులగణన పేటెంట్ కాంగ్రెస్‌కే దక్కుతుందని , ఇప్పుడు బీజేపీ, బీఆర్‌ఎస్‌లు కూడా కులగణన గూర్చి మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. 'బీసీ'ని రాష్ట్ర అధ్యక్షుడిగా పెట్టే దమ్ము బీఆర్‌ఎస్‌కు, బీజేపీకి లేదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. కులాలుగా విడిపోవద్దని, బీసీలుగా కలిసి హక్కుల కోసం ఉద్యమించాలని కోరారు.రాబోయే కాంగ్రెస్ కమిటీల్లో 60శాతం వరకు బీసీ, ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలకే కెటాయిస్తామన్నారు. బీసీ కులగణన అయ్యాకే స్థానిక ఎన్నికలకు పోతామని ఆన్నారు. అందరికి సమన్యాయం చేయాలనేదే కాంగ్రెస్ మూలసిద్దాంతమని మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. పార్టీని నమ్ముకుని కష్టపడేవారికి కీలకపదవులు వస్తాయని ఆయన పేర్కొన్నారు. అందుకు తానే ఉదాహరణ అని అన్నారు. భవిష్యత్తులో కాబోయే పీఎం రాహుల్ గాంధీనే అని , రాహుల్ గాంధీ ఆకాంక్షలను నెరవేర్చేందుకు అందరూ చేతులు కలపాని, రాహుల్‌కు సంఘీభావంగా నిలవాలని కోరారు. మాజీ రాజ్యసభ సభ్యుడు హనుమంతరావు మాట్లాడుతూ మహేశ్‌కుమార్ గౌడ్‌కు తన సంపూర్ణమద్దతు ఉందని అన్నారు. బీసీ కులగణన తప్పకా జరగాలని కోరారు. పనిచేసే నిజమైన కార్యకర్తలకు న్యాయం జరగాలని సూచించారు. మిగతా 2లో

### దయాకర్ రెడ్డి మంత్రం

# కబ్జాల తంత్రం

- ట్రస్ట్ పేరుతో విచ్చలవిడి కబ్జాలు
- మొదటి లేఔట్‌లో స్కూల్ జాగా ఖతం
- 4400 గజాలు 40 కోట్ల విలువ చేసే స్థలం హాంఫట్
- ప్రగతి నగర్‌ను దోచేస్తున్న దయాకర్ రెడ్డి

వివరాలు 2లో



మొదటి లే ఔట్‌లో స్కూల్ జాగాను కబ్జా చేసి నిర్మించిన రెండు భవంతులు

# విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్..విద్యార్థులు చదువులతో పాటు క్రీడలలో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. గురువారం కుషాయిగూడ హైస్కూల్ లో నిర్వహించిన 68వ ఎస్ జీ ఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జోనల్ లెవల్ అండర్ 14,17 కబడ్డి-ఖోఖో ,వాలిబాల్ సెలక్షన్ పోటీలకు స్థానిక కార్పోరేటర్ బోంతు శ్రీదేవి తో కలిసి ఆయన ముఖ్య అతిధిగా హజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలలో రాణించి ప్రపంచం గర్వించే స్థాయిలో దేశాన్నినిలబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, నాగిళ్ల బాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# టాటా సోల్‌ఫుల్ సంస్థ మసాలా మ్యూస్లీ ప్రారంభం

## తృణధాన్యాలు (మిల్లెట్స్) తో చేసే అల్పాహారాలలో సరికొత్త విప్లవం, భారతీయ రుచి ఆధారంగా రూపొందించబడింది




హైదరాబాద్, మేజర్‌న్యూస్: భారతదేశంలో ప్యాకేజడ్ ఫుడ్ మార్కెట్‌లో లీడర్ అయిన టాటా సోల్‌ఫుల్ సంస్థ టాటాసోల్‌ఫుల్ మసాలా మ్యూస్‌లీని ప్రత్యేకంగా ప్రారంభించింది. ఈ వినూత్నమైన ప్రొడక్ట్ సాధారణ మ్యూస్లీ కంటే ప్రత్యేకమైన, రుచికరమైన అల్పాహారం అందించడంతో పాటు... సరసమైన ధరలో ఆరోగ్యకరమైన, స్పష్టంగా చెప్పాలంటే భారతీయ అల్పాహారం, స్నాక్స్ రంగంలో ఒక సరికొత్త దశను సూచిస్తుంది. 'మస్త్ మసాలా' 'టీఖా ట్విస్ట్' అనే రెండు రకాల ఫ్లేవర్లలో లభిస్తుంది. టాటా సోల్ ఫుల్ మసాలా మ్యుయెస్లీ తృణ . దాన్యాల (మిల్లెట్స్) ఆహార అనుభవాన్ని అత్యంత ప్రత్యేకంగా అందించడమే లక్ష్యంగా ఈ ప్రొడక్ట్‌ను అందిస్తుంది. టాటా సోల్ ఫుల్ మసాలా మ్యూస్లీ... మ్యూస్లీని రుచికరమైన మసాలా ట్విస్ట్‌తో మిళితం చేసే ఒక అగ్రగ్రామి ప్రొడక్ట్. 16% క్రంచీ మిల్లెట్ల రుచితో రూపొందించబడింది. ఇది సాధారణ స్వీట్ మ్యూస్లీల కంటే వేరుగా ఉంటూనే, మ్యూస్లీ శ్రేణిలో అత్యంత విలక్షణమైన రుచులను అందిస్తోంది. టాటా సోల్‌ఫుల్ మసాలా మ్యూస్లీ ప్రత్యేకంగా పెరుగుతో ఆస్వాదించేలా రూపొందించబడింది. ఇది భారతీయ రుచికి ప్రాధాన్యతనిస్తూ దానికి అనుగుణంగా క్రంచీ మిల్లెట్స్, గోధుమ, మొక్కజొన్నల ఫ్లేక్స్‌తో చేయబడి ఆరోగ్యకరమైన, సంతృప్తికరమైన అల్పాహారం లేదా స్నాక్ అనుభవాన్ని అందిస్తుంది. క్రంచీ మిల్లెట్ల మిశ్రమం ఆకృతిని, ప్రొడక్ట్ ప్రొఫైల్‌ను మరింత మెరుగుపరుస్తుంది. అధిక ఫైబర్, ఆరోగ్యకరమైన అల్పాహారాన్ని అందిస్తుంది. ఇది ఫ్రై చేయడం కాకుండా, బేకింగ్ పద్ధతిలో తయారు చేయబడింది. దీనిలో ప్రిజర్వేటివ్‌లు లేదా ట్రాన్స్ ఫ్యాట్‌లు ఉండవు. భారతీయ రుచి ప్రాధాన్యత చెక్కుచెదర కుండా ఉంచడం ద్వారా వినియోగదారులు ఆరోగ్యకరమైన ఈ మసాలా మ్యూస్లీని ఆస్వాదించవచ్చు. ఈ వేగవంతమైన ప్రపంచంలో వినియోగదారులు అనుకూలంగా ఉండే, ఆరోగ్యకరమైన ఆహారాన్ని మాత్రమే ఎక్కువగా కోరుకుంటారు. టాటా సోల్ఫుల్యొక్క కొత్త మసాలా మ్యూస్లీ రెండు దేశీ ఫ్లేవర్లలో రెడీ–టు–ఈట్ తృణధాన్యాలతో ఈ డిమాండ్‌ను తీరుస్తుంది. సోల్ఫుల్ రసిక ప్రశాంత్ గారు ప్రొడక్ట్ ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడుతూ మా మసాలా మ్యూస్లీ... మ్యూస్లీ మార్కెట్‌లో నూతన ఒరవడిని సృష్టిస్తుంది అని అన్నారు. తృణధాన్యాలు చాలా కాలంగా భారతీయుల ఆహారంలో ప్రధానమైనవి. ఆరోగ్య ప్రయోజనాలు, సాంస్కృతిక ప్రాముఖ్యత ఆధారంగా అవి చాలా విలువైనవి. ఈ సాంప్రదాయ ధాన్యాలను మాసాలేదార్ రుచులతో నింపడం ద్వారా, మేము కొత్త రుచి అనుభూతిని అందించడంతో పాటు భారతీయ ఆహార సంప్రదాయాలలో మసాలా ఆహారాలకు ఎంతగానో ప్రాధాన్యత ఇస్తున్నాం. ఈ విధానమే మా ఈ ప్రొడక్ట్ ను సాధారణ మ్యూస్లీల నుండి వేరుగా, ప్రత్యేకంగా ఉంచుతుంది. ఈ ప్రత్యేక రుచి మా ఉద్దేశ్యానికి అనుగుణంగా మ్యూస్లీ వర్గానికి ప్రొడక్ట్‌గా ఎక్కువ మంది వినియోగదారులను ఆకర్షిస్తుందని, వినియోగదారులలో అత్యంత ప్రజాదరణ పొందిన మ్యూస్లీ ప్రొడక్ట్‌గా నిలుస్తుందని మేము విశ్వసిస్తున్నామన్నారు. టాటా సోల్‌ఫుల్ మసాలా మ్యూస్లీ రెండు పరిమాణాలలో అందుబాటులో ఉంది: రూ. 389/– కి 500, రూ. 120/– కి 160 ( అన్ని పన్నులతో కలిపి) టాటా సోల్‌ఫుల్ మిల్లెట్ మ్యూస్టీ శ్రేణిలో ఈ కొత్త ప్రొడక్ట్స్ చేరడం ద్వారా అల్పాహారం, అల్పాహారం తినే సమయాలలో మరింత సంతోషాన్ని నింపేలా, మరింత రుచికరమైన ఎంపికను అందిస్తుంది. టాటా సోల్‌ఫుల్ వినియోగదారులు ఆశించే సమకాలీన అభిరుచులు, అవసరాలను తీర్చేలా రూపొందించిన తృణధాన్యాలు, స్నాక్స్‌తో ప్రత్యేక ఐటమ్స్‌ను అందిస్తుంది. సరసమైన ధరలలో, అత్యుత్తమ నాణ్యతతో టాటా సోల్‌ఫుల్ ఆరోగ్యకరమైన, రుచికరమైన ఆహారాన్ని అందించడంలో ఎల్లప్పుడూ ముందు ఉంటుంది.

# రాహుల్ గాంధీ వదిలిన బీసీ బాణాన్ని

**మొదటి పేజీ తరువాయి :**పార్టీలో జరుగుతున్న పరిణామాలను నిష్పక్షపాతంగా సీఎంకు వివరించాలని అప్పుడే పార్టీని కాపాడుకోవచ్చునని మహేశ్‌కుమారుకు సూచించారు. ధరణిలో గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిచేయాలని సూచించారు. కొత్తతరం,పాతరం నేతల మధ్య సమన్వయం ఉండేలా చూడాలని మహేశ్‌కుమార్ కు సూచించారు. ప్రభుత్వ సలహాదారు,సీనియర్ కాంగ్రెస్‌నేత కేశవరావు మాట్లాడుతూ కులగణన జరగాలని కానీ కులగణన పేరున కులాల మధ్య సఖ్యత చెడేలా చేయవద్దని సూచించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పార్టీలో వారసత్వం లేకున్నా కష్టపడి ఎదిగిన వ్యక్తి మహేశ్‌కుమార్ అని అభినందించాడు. అవకాశాలు ఎవ్వరూ ఇవ్వరని ,ఇది రాజకీయమని, హక్కులకోసం రాజకీయపోరాటం చేసినపుడే ఎవరైనా ఎదుగుతారని అన్నారు. కులగణన చేసే బాధ్యత కాంగ్రెస్‌పార్టీదేనని అన్నారు. పార్టీ, ప్రభుత్వం మధ్య సమన్వయం కుదిరేలా పార్టీ అధ్యక్ష పదవిని సమర్ధవంతంగా నిర్వహించాలని మంత్రి పొన్నం శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతిపక్షం లో ఉన్నపుడు మహేశ్‌కుమార్ క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీలో మంచి పేరు తెచ్చుకున్నారని ,అందుకే ఇప్పుడు ఆయన ఉన్నతస్థాయికి ఎదిగారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కోదండరెడ్డి, నిర్మలాజగ్గరెడ్డి,జాజుల శ్రీనివాస్‌గౌడ్, కుందారం గణేషాచారి,మాజీ మంత్రి శంకర్‌రావు, రోహిన్‌రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, వినోద్‌లతో పాటు కార్పొరేషన్ ఛైర్మెన్లు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్‌నేతలు ,కార్యకర్తలు, బీసీ ఎస్సీ ఎస్టీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.చక్రాల రఘు ఆధ్వర్యంలో సాంస్కృతిక ఆటాపాటా స్పూర్తివంతంగా నిర్వహించారు.

# అద్దెలు వసూలు చేస్తున్న రాజకీయ బ్రోకర్లు




మలక్‌పేట్, మేజర్‌న్యూస్ : మలక్పేట్ కన్స్టన్సీలో పలు ప్రాంతాలలో ఫుట్ పాట్లను అక్రమించుకొని కొందరు వ్యాపారాలు కొనసాగిస్తున్న జిహెచ్ఎంసి అధికారులు, ట్రాఫిక్ పోలీసులు, పట్టించుకోవడం లేదని ఆరోపణలు సర్వత్ర వెల్లువెత్తుతున్నాయి. కొందరు భవన యజమానులు, మరి కొంతమంది రాజకీయ పార్టీలకు చెందిన చోట మోట నాయకులు పాదాచరులు రాకపోకలు సాగించడా నికి జిహెచ్ఎంసి ఏర్పాటు చేసిన ఫుట్ పత్ లను బహిరంగంగా అద్దె కిస్తు డబ్బులు దండు కుంటు న్నట్లు విమర్శలు ఉన్నాయి. ముసరాంబాగ్ మెట్రో స్టేషన్ నుండి మలక్పేట్ సూపర్ బజార్ వరకు,సలీంనగర్ బస్టాప్ నుండి దిల్సుక్నగర్ నుండి నల్గొండ %ఇ% రోడ్ వరకు 300 వందల నుండి 1000 వరకు మలక్పేట్ ప్రాంతంలో కొంతమంది రాజకీయ పార్టీలకు చెందిన చోట మోట లీడర్లు ఫుట్ పాత్ లను అద్దెకిస్తూ చిరు వ్యాపారుల నుండి మూడు వేల నుండి 6వెల వరకు ముక్కు పిండి వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇడ్లీ బండి, మిర్చి బండి, టీ స్టాల్స్, మిల్స్ బండి, ఫ్రూప్ట్ బండ్ల కాడ, చెప్పాలంటే వందల పేర్లు ఉన్నాయి, వెంకటాద్రి సినిమా ఎదురుగా 800 నుండి 1000 రూపాయల వరకు ఇస్తున్నామని కొంతమంది అనడం జరిగింది. దిల్సుఖ్నగర్ చౌరస్తా నుండి గడ్డిన్నారం కాంపౌండ్ వరకు కొంతమంది రాజకీయ నాయకుల ఇష్టారాజ్యం, వీళ్లు చెప్పిందే వేదం.ఫుట్ పాత్ లపై అక్రమ వ్యాపారులు కొనసాగుతుండడంతో పదచారులు రోడ్డుపై నడిచే క్రమంలో ప్రమాదాలు జరుగుతు న్నాయని మలక్పేట్ ప్రజలు ఆందోళన చెందుతు న్నారు. ఈ ప్రాంతంలో బహిరంగంగా ఫుట్ పాత్ ల అక్రమానాలు జరుగుతున్న ఇటు జిహెచ్ఎంసి, అటు ట్రాఫిక్ పోలీసులు గాని ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. జిహె చ్ఎంసి వాళ్లకు, ట్రాఫిక్ పోలీసులకు మామూ లు అందు తుండవచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి, ట్రాఫిక్ పోలీస్ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## దయాకర్ రెడ్డి మంత్రం

# కబ్జాల తంత్రం

**వామపక్ష పాలనలో ప్రగతి నగర్ అభివృద్ధి ఎంత చెందిందో అంత మేరా ధ్వంసం అయ్యింది. కూకట్పల్లి కి కూతవేటు దూరం ఉండడంతో అభివృద్ధి ఇక్కడ శరవేగంగా జరిగింది. అభివృద్ధి మాటను ఇక్కడిపాలకులు ముఖ్యంగా పాలన కేంద్రీకృతం చేసిన మాజీ ఎంపీటీసీ మాజీ సర్పంచ్ దయాకర్ రెడ్డిా భయంకరమైన విధ్వంసం సృష్టించారు. ఏమీ లేకుండా వచ్చి వీళ్ళకోట్లకు ఎదిగాడు. ప్రగతి నగర్ లోని ఓపెన్‌స్పేస్లు, పార్కులు, యు ఎల్ సి భూములను బై నెంబర్లు, ఒక్క సర్వే నెంబర్లుపేర్లతో కొల్లగొట్టి వేలకోట్ల కు అధిపతి అయ్యాడు.**

హైదరాబాద్,మేజర్ న్యూస్ :పేరులోనే అభివృద్ధిని అంటుకున్న ప్రగతి నగర్ అందుకు తగ్గట్టు శరవేగంగా అభ్రుద్ధి చెందింది. అయితే అభివృద్ధి మాటున ఇక్కడి పాలకులు విద్వంసం సృష్టించారు. పాలన కేంద్రీకృతం అంటూ, ఆదర్శవంతమైన పాలన అంటూ కబ్జాలకు తెగబడ్డారు. ఒకే దేవాలయం, ఒకే మసీదు, ఒకే చర్చి, ఒకే పాలకుడు అని ఎడా పెడా దోచేశారు. ప్రజలు ఎవర్ని గెలిపించినా సరే తెర వెనుక అంతా తానై ఓ హిట్లర్ మాదిరి నియంతృత్వ పాలన సాగించాడు.. ఆయనే మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ దయాకర్ రెడ్డి. పేరుకే ఇక్కడ ప్రజాస్వామ్య పాలన సాగింది.. ఎవరు ఎన్నికైనా దయాకర్ రెడ్డే ఇక్కడి రూలర్.. అన్న చందంగా పాలన సాగింది. ఇలా దయాకర్ రెడ్డి మాటే ఇక్కడి శాసనంగా మారడంతో ప్రగతినగర్ గ్రామ పంచాయతీ పాలనలో అప్పటి గ్రామ కార్యదర్శుల, ఈఓ ఆర్డీలు,

ఎంపీడీఓ లు, డీఎల్పీఓలు ఆయనకు తగ్గేట్ నడ్చుకున్నారు. పైకి అభివృద్ధి మంత్రం అంటూనే లోలోన మాత్రం కబ్జాలతో ప్రగతినగర్ను విద్వంసకరంగా దోచేసుకున్నాడు.. గ్రామ పంచాయతీ పాలన ముగిసి కార్పొరేషన్ పాలన కూడా ముగుస్తున్నా నిజాంపేట్ కార్పొరేషన్ లో ఇప్పటికీ ఆయన హవాకు ఎదురెలేదు అని చెప్పాలి. ఫలితంగా ఇష్టారాజ్యంగా కబ్జాలు చేసేసి వేయి కోట్లకు పైగా ఎదిగాడని ఆయన వర్గానికి సంబంధించిన మాజీ ఉప సర్పంచ్ సుధీర్ రెడ్డి ఆరోపిస్తున్నారు. 24 గ్రామ పంచాయతీ పాలన సరిపోదని కార్పొరేషన్ ఏర్పడ్డాక కూడా ఇంకా కబ్జాలు చేస్తూ అందిన కాడికి దండుకుంటున్నాడని ఆరోపిస్తున్నారు.

**40 కోట్ల స్కూల్ జాగా ఖతం :** ప్రగతి నగర్ లోని మొదటి లే – ఔట్ సర్వే నెంబర్ 169, 170, 171, 175 మరియు 176 లో 41.5 ఎకరాల్లో ఏర్పాటు చేయగా అందులో 6.30 ఎకరాల రోడ్లు, పార్కులను, ఓపెన్ స్పేస్ ల కోసం వదిలేశారు.. తొలుత ఇది అప్పటి హుడా లే – ఔట్ అని ప్రచారం చేసి క్రయ – విక్రయాలు జరుపగా ఫైనల్ లే – ఔట్ చేయకుండా అప్పటి పాలకుల్లో ఒకరైనా దయాకర్ రెడ్డి అడ్డుపడి తన దుర్బుద్ధితో కచ్చా లే – ఔట్ గానే వ్యవహరించి పంచాయతీ పాలన ముగిసినా ఇప్పటికీ ఫైనల్ లే – ఔట్ చేయకుండా దేవలపర్లతో పార్కులు, ఓపెన్ స్పేస్ లను ట్రస్ట్ పేరుతో లీజ్ కు రాయించుకుని ఆ తర్వాత లీజు డీడ్ ను క్యాన్సర్ చేసుకుని ఆ తర్వాత సెల్ డీడ్ చేసి అలా మొత్తం మొదటి లే అవుట్ లో 4400 గజాలను దయాకర్ రెడ్డి కొల్లగొట్టారు. దీని విలువ బహిరంగ మార్కెట్ లో 40 కోట్ల పై మాటే.

**స్కూల్ జాగాను తెలివిగా కొట్టేసిన వైనం ..** ప్రతి లే – ఔట్ లో తప్పనిసరిగా ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ నిబంధనలకు లోబడి 40 శాతం ఓపెన్ స్థలాలను లే అవుట్ ను అభివృద్ధి పర్చిన దెవలపర్లు వదిలిపెట్టాలి. లే అవుట్ అనుమతి అప్పట్లో హుడా ఇప్పట్లో హెచ్ఎండీఏ, లేదా డిటిసీపీ నుండి అనుమతులు తెచ్చుకోవాల్సి ఉంటుంది. ప్రగతి నగర్ లో వామపక్ష పాలన పేరుతో దయాకర్ రెడ్డి అనే నియంత పాలించి ఇష్టా రాజ్యంగా దోచుకున్నారు. వందల కోట్ల విలువ చేసే ఓపెన్ స్థలాలు కొల్లగొట్టి తన సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ప్రశ్నిస్తే సేవ చేస్తున్నానని చెబుతూనే మరో వైపు దోపిడీ చేస్తున్నారు.. ఈ క్రమంలోనే మొదటి లే ఔట్ లోని 4400 గజాల ఓపెన్ స్థలాన్ని తెలివిగా లీజు డీడ్ అంటూ పీపుల్స్ ట్రస్ట్ పేరుతో తీసుకుని దాన్ని డెవలప్ చేసి అంటే నిర్మాణాలు, గ్రామ పంచాయతీ అనుమతులు, ఇంటి పన్ను చెల్లించి ఆ తర్వాత తెలివిగా తన పెరుమీదికి మార్చుకుని కోట్లాది రూపాయలను విక్రయించడం అనంతరం తన బినామీల పేరుతో హెచ్ఎండిఏ లో నిర్మాణ అనుమతులు తీసుకుని రియల్ ఎస్టేట్ చేయడం ద్వారా కోట్లాది రూపాయలు కొల్లగొట్టారు.. ఇలా దయాకర్ రెడ్డి మొదటి లే – ఔట్ లోని 40 కోట్ల జాగాలో రెండు పెద్ద పెద్ద భవంతులు నిర్మించగా తాజాగా 591 మరియు 591 గజాల్లో రెండు నూతన భవంతులు తన బినామీలతో నిర్మిస్తున్నాడు. దీని విలువ 40 కోట్ల పైమాటే

### ప్రగతినగర్‌ను దోచేశాడు సుధీర్ రెడ్డి,ఉప సర్పంచ్

అన్నీ తానై ప్రగతి నగర్‌ను దయాకర్ రెడ్డి దోచేశాడు. ప్రతి లే – ఔట్ లో పదుల సంఖ్యలో ఓపెన్ స్థలాలు మాయమయ్యాయి. పొట్టకూటి కోసం వచ్చిన బిల్డర్లను బినామీలుగా తయారు చేసి ప్రగతినగర్ దోచుకున్నారు. ఇలా వందల కోట్లు దోచుకున్నారు. మొదటి లే ఔట్ లో 40 కోట్ల విలువ చేసే స్కూల్ జాగా ను ఆక్రమించి ఇది చాలదన్నట్లు ఇప్పుడు గుళ్ళ, గోపురాలపై పడ్డాడు. ఒకే గుడి, ఒకే చర్చి, ఒకే మసీదు అంటూ కేవలం గుడిని మాత్రమే కబ్జా చేస్తున్నాడు. దయాకర్ రెడ్డి పై ప్రభుత్వం స్పందించి కబ్జా చేసిన స్థలాలపై విచారణ చేయాలి.


మాజీ ఉప సర్పంచ్
సుధీర్ రెడ్డి







### గణనాథుడి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలిసి

#### వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మా యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఉన్న వినాయకుని మండపాలను వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మా యాదవ్ దర్శించుకున్నారు. డివిజన్ పరిధిలోని శక్తినగర్, గుంటి జంగయ్యనగర్, జహంగీర్‌నగర్, వనస్థలిపురం కాంప్లెక్స్‌లలో ఉన్న వినాయక మండప నిర్వాహకుల ఆహ్వానం మేరకు గణనాథులను దర్శించుకున్న ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వనస్థలిలో వినాయక ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయని, ఉత్సవాల సందర్భంగా కాలనీలు మొత్తం ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయని ఈ సందర్భంగా కుట్ల నర్సింహ్మా యాదవ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గణనాథుడి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# 9 క్యారట్ల బంగారు ఆభరణాలపై వివరణ : దుబ్బాక కిషన్ రావు



డిప్యూటీ సిటీ ఇన్చార్జ్ మేజర్ న్యూస్: ఇటీవల కేంద్ర ప్రభుత్వము. 9 కారట బంగారు ఆభరణాలను హాల్ మార్క్/బిస్మార్కో మార్కెట్లోకి అమ్మకానికి ఆమోదయోగ్యంగా ముందుకు అడుగులు వేస్తున్నట్టు సమాచారం.9 కారట బంగారు అభరణాలు అంటే 37.5% మేలిమీ బంగారము మిగతా వెండి మరియు రాగి కలిపిన ఆభరణాలను మార్కెట్లో అమ్ముకునేటందుకు సంకేతాలు ఇచ్చినది, కారణం ప్రపంచ మార్కెట్లో 24 కేరట్ ప్యూర్ సొక్కము బంగారం 75,000 రూపాయలకు 10 గ్రాములు/తులం ఉండటము, సామాన్య ప్రజలకు 22 క్యారెట్ బంగారు అభరణాలు రూపాయలు 65,000/10గ్రాములు ఉండటము కూడా ఒక కారణంగా అగుపిస్తున్నది.9 కేరట్ బంగారు అభరణాలు భారత స్త్రీమూర్తులు వేసుకుని వొంటరిగా వెళ్లిన దొంగతనాలకు అవకాశాలు లేనందువల్ల కేంద్ర ప్రభుత్వం, బంగారు ఆభరణాల జువెలర్స్ మరియు నాయకులతో సంప్రతింపులు జరువుతున్న సమాచారం.ఇది శుభ పరిమాణంగా బావించవచ్చు 9క్యారెట్ బంగారు ఆభరణాలు గట్టిగా ధృఎఢముగా ఉండటము, దొంగతనాలకు ఆస్కారము ఉండక పోవస్వర్ణకారడము, మరియు రూపాయలు 22,000/10గ్రాముల వస్తువులు లభించే అవకాశము ఉన్న కారణం.ప్రతి బంగారు వస్తువు/ఆభరణం హాల్ మార్క్/బిస్మార్క్ ఉండడమూ వల్మా మోసాలకు ఆస్కారము లేదు. 9 క్యారెట్ బంగారు వస్తువులు చేయడమూ స్వర్ణకారుడికి కొంచము కష్టంగా ఉండును, మెషిన్లో చేయడానికి ఎక్కువ అవకాదాలు కలవు. ఉత్తర భారత దేషఉంలో ఆదరణ ఉండే అవకాశాహము కలదు, కానీ దక్షిణ భారత దేశంలో తొందరగా ఆదరణ రాక పోవచ్చు.

## సింగిరెడ్డి మాధవ రెడ్డికి నివాళులు అర్పించిన కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు తెలంగాణ ఉద్యమకారుడు సింగిరెడ్డి మాధవ రెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డితో పాటుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**IN THE COURT OF HON'BLE PRL.SENIOR CIVIL JUDGE : R.R.DIST., AT : L.B. NAGAR**
**S.O.P.No. 20 OF 2024**

**BETWEEN:**

1. Smt. Mukteevi Krishna Priya, D/o. Late Mukteevi Badari Nayarana, Aged: 54 years, Occ: Housewife, R/o. 2-2-4, Snehapuri Colony, Main Road, Opp. Appollo Pharmacy, Nagole, R.R. District -500035. Presently Residing at: 24 Watersplace, Ajax Ontario L1Z 0E5, Canada.
2. Smt. Mukteevi Vijaya Laxmi D/o. Late Mukteevi Badari Narayana, Aged: 51 years, Occ: Housewife, R/o. 2-2-4, Snehapuri Colony, Main Road, Opp. Appollo Pharmacy, Nagole, R.R. District-500035. Presently Residing at: R/o. 8 Lisa St, Unit 2405, Brampton, Ontario L6T 4S6, Canada.
3. Smt. Mukteevi Lakshmi Andal @ Bollapragada Lakshmi Andal D/o. Late Mukteevi Badari Narayana, Aged: 48 years, Occ: Government Servant, R/o. 2-2-4, Snehapuri Colony, Main Road, Opp. Appollo Pharmacy, Nagole, R.R. District-500035. Presently Residing at: 150 Egloff Cr, Folson, CA-95630, USA.
4. Smt. Mukteevi Sudha Rajya Lakshmi D/o. Late Mukteevi Badari Narayana, Aged: 45 years, Occ: Private Employee, R/o. 2-2-4, Snehapuri Colony, Main Road, Opp. Appollo Pharmacy, Nagole, R.R. District-500035 Presently Residing at: 23395, Stoneleigh ct, South Lyon, Michigan-48178, USA.
(Petitioner Nos. 1 to 4 are represented by their GPA holder: Sri. Gottumukkala Sri Krishna Chaitanya S/o. Sri. G. Srinivas, Aged: 32 years, Occ: Private Employee, R/o. 1-8-588/1, Azamabad, behind RTC KalyanaMandapam, Achaiah Nagar, Hyderabad – 500020.
5. Sri. Gottumukkala Srinivas S/o. Sri. G. Seshacharyulu, (Husband of Late Smt. Gottumukkala Sharmila @ Smt. Mukteevi) Aged: 58 years, Occ: Private Employee, R/o. 2-2-4, Snehapuri Colony, Main Road, Opp. Appollo Pharmacy, Nagole, R.R. District – 500035.
6. Sri. Gottumukkala Sri Krishna Chaitanya S/o. Sri. G. Srinivas, (Son of Late Smt. Gottumukkala Sharmila @ Smt. Mukteevi) Aged: 32 years, Occ: Private Employee, R/o. 1-8-588/1, Azamabad, behind RTC Kalyana Mandapam, Achaiah Nagar, Hyderabad – 500020.

...Petitioners

and

1. State Bank of India, Alkapuri Branch, Rep. by its Branch Manager, D.No. 13-10, Alkapuri, VD Prasad Rao School Building R.R. District, Telangana-500035
2. IDBI Bank Ltd., L.B.Nagar Branch, Rep. by its Branch Manager, Plot No. 15 & 28, Srinivasa Chambers, L.B.Nagar Ring Road, Mansoorabad Circle, R.R. District – 500074.
3. ICICI Bank Ltd., L.B.Nagar Branch, Rep. by its Branch Manager, 3-11-467, Beside Kushal Convention, LB Nagar, Mansoorabad, R.R. District - 500074, Telangana.
4. All concerned. ...Respondents

To,
All Concerned (R4)

Whereas the above-named petitioners had filed the Succession O.P against the respondents herein to issue Succession Certificate in favour of the petitioners in respect of claim of the various Fixed Deposit Receipts and other instruments of the deceased Mukteevi Badri narayana, who died on 25-01-2024, and the same is posted to 25-09-2024 before the above Court. If any person/s has any objection, he / she shall appear personally or through the counsel duly instructed before the Court on the said date at 10:30 AM with all such objections supported by documents, failing which the above S.O.P. will be heard exparte and determined in accordance with law.

//By the Order of the Hon'ble Court//

**Smt. Gayathri,**
Advocate & Arbitrator,
Flat – 103, 1-10-186, Street No. 7,
Rajeswari Castle Apartments,
Ashoknagar,Hyderabad – 500020.
Ph: 9391327107
Place: R.R. District

### బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వ్యాపార విద్యను సులభతరం చేయడానికి

# కొత్త అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ క్యాంపస్ ప్రారంభం

### 3-సంవత్సరాల ఎంటర్ ప్రైన్యూర్‌షిప్ ప్రోగ్రామ్ 12వ గ్రేడ్ తరగతుల తర్వాత విద్యార్థులకు అనుభవజ్ఞులైన విద్యావేత్తలు, రియల్ టైమ్ వ్యస్థాపకుల ద్వారా బోధించడానికి వీలు కల్పిస్తుంది

హైదరాబాద్, మేజర్‌న్యూస్:బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం కొత్త-వయస్సు క్యాంపస్, వ్యవస్థాపక విద్యపై దృష్టి సారించింది. గురువారం హైదరాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో భవిష్యత్ వ్యవస్థాపకులకు సౌకర్యాలు కల్పించడానికి దాని 3 సంవత్సరాల ప్రోగ్రామ్, వారి క్యాంపస్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. విద్యార్థి-కేంద్రీకృత, ఫలితం-ఆధారిత కార్యక్రమం భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా విభిన్న అభ్యాస ట్రాక్‌లను కలిగి ఉంది. వ్యాపారం, టెక్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో ఈ ప్రోగ్రామ్ మెట్ కార్ప్‌లో ఉన్న సరికొత్త క్యాంపస్‌లో అందించబడుతుంది, దానితోపాటు ఆన్-క్యాంపస్, రెసిడెన్షియల్, బ్లెండెడ్ లెర్నింగ్ ఫార్మాట్. ప్రోగ్రామ్ యొక్క ప్రత్యేక పాఠ్యాంశాలు బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ యొక్క విభిన్న కోర్సు ఎంపిక చర్యలు-ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, వ్యాపారం, సాంకేతికతను నొక్కి చెప్పడం ద్వారా హైలైట్ చేయబడింది.బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వ్యవస్థాపకుడు పవన్‌అల్లెనా ఈ కార్యక్రమం, క్యాంపస్ ప్రారంభం గురించి తన ఆలోచనలను తెలియజేశారు. తదుపరి తరం వ్యవస్థాపకులకు సాధికారత కల్పించడం ద్వారా దేశంలో సమగ్ర వ్యాపార విద్యా పర్యావరణ వ్యవస్థను సృష్టించడం మా దీర్ఘకాలిక దృష్టి, బహుముఖ బోధన, ఆచరణాత్మక, వాస్తవ-ప్రపంచ అంతర్దృష్టి ద్వారా, మా లక్ష్యం భారతీయ గ్రాడ్యుయేట్‌లను వారి కెరీర్ లక్ష్యాలతో సమలేఖనం చేయడం,



వ్యవస్థాపకత అభివృద్ధి చెందుతున్న వృత్తిపరమైన మార్గాలను ప్రోత్సహించడానికి వారికి సౌకర్యాలు కల్పించడం -సెంచరీ స్కిల్ సెట్‌లు, ఐడియా పిచింగ్, బిజినెస్ ప్లాన్ పోటీలతో సహా, కొత్త వెంచర్‌లకు మార్గం సుగమం చేస్తుంది. సాధారణ వ్యాపార భావనలకు మించిన 21వ శతాబ్దపు విద్యార్థులలో డిమాండ్ ఉన్న నైపుణ్యాలను ఏకీకృతం చేసేందుకు ప్రత్యేక పాఠ్య ప్రణాళిక రూపొందించబడింది. ఇది సహన మూలధనం, వ్యక్తిగత ఆర్థిక నిర్వహణ, వెంచర్ క్యాపిటల్ ఫిండింగ్, నిధుల సేకరణ, వాల్యుయేషన్‌లు, నెట్ వర్కింగ్ నైపుణ్యాలు, వ్యాపార కమ్యూనికేషన్‌లు, డిజైన్ థింకింగ్, ఫైనాన్షియల్ మోడలింగ్, బిజినెస్‌లా, అనేక ఇతర అంశాలపై పునాది అవగాహనను పెంపొందించడానికి చూస్తుంది. బోధనా పద్ధతి, జ్ఞాన-భాగస్వామ్య ప్రక్రియ అభ్యాసకుల నేతృత్వంలోని అధ్యాపకులచే నడపబడుతుంది. అకాడెమియా, పరిశ్రమలు, స్టార్ట్-అప్ వ్యవస్థాపకులు, పెట్టుబడిదారులు, సలహాదారులు, ఇతరుల నుండి విభిన్న ప్రొఫైల్‌ల మిశ్రమం. బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ యొక్యాంపస్ సృజనాత్మక, వ్యాపార ఆలోచనలకు యాక్సిలరేటర్‌గా పనిచేస్తుంది. విద్యార్థుల కోసంకో-వర్కింగ్ స్పేస్, లైవ్బాక్-మార్కెట్, స్టార్టప్ వార్తలు, ఇతర సౌకర్యాలతో కూడిన కేఫ్‌తో, క్యాంపస్ అన్ని వాటాదారుల మధ్య సమ్మిళిత వ్యాపార సంస్కృతిని ఏకీకృతం చేయడానికి చూస్తుంది.

**బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ గురించి :** బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అనేది భారతదేశంలోని ప్రముఖ కొత్త-యుగం అండర్ గ్రాడ్యుయేట్ క్యాంపస్. వ్యవస్థాపక విద్య పవన్ అల్లెనా స్థాపించిన ఈ సంస్థ ప్రత్యేకమైన క్యాంపస్‌ను అందిస్తుంది.వ్యవస్థాపక విద్యకోసం, హ్యాండ్-ఆన్ ప్రోగ్రామ్ ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను శక్తివంతం చేయడం వారి వెంచర్లను ప్రారంభించడానికి స్కేల్ చేయడానికి ఆవిష్కరణ నాయకత్వం, వాస్తవ-ప్రపంచ వ్యాపార నైపుణ్యాలపై దృష్టి సారించింది. నెలనుండి అనుభవజ్ఞులైన వ్యవస్థాపకులు, నిపుణుల సహాయంతో, దానిపాఠ్యాంశాలు వాస్తవ ప్రపంచ అభ్యాసానికి ప్రాధాన్యతనిస్తుంది. వ్యాపారాన్ని ఆవిష్కరించడానికి, నడిపించడానికి, మార్చడానికి విద్యార్థులను సిద్ధం చేస్తుంది ప్రకృతి దృశ్యం.

# స్టాన్లీ కళాశాలలో ముగిసిన ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఎక్స్‌పో - 2024



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అబిడ్స్ లోని స్టాండ్లీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల కోసం ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఎక్స్పో - 2024 కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ప్రపంచంలోని దాదావు 30 దేశాల నుంచి వచ్చిన వివిధ యూనివర్సిటీ ప్రతినిధులతో ఈ సమావేశాన్ని కళాశాల చైర్మన్ కృఎష్ణారావు , అకడమిక్ డీన్ డాక్టర్ ఏ వినయ్ బాబు లు విద్యార్థుల భవిష్యత్తు కోసం ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సత్యప్రసాద్ లంక కార్యక్రమానికి స్వాగత ఉపన్యాసం చేసి అతిథులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా హయ్యర్ స్టడీస్ కమిటీ ( హెచ్ ఎస్ సి) కన్వీనర్ డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ.. ఈ ఎక్స్పో విద్యార్థులకు నేరుగా విదేశీ యూనివర్సిటీ ప్రతినిధులతో మాట్లాడేందుకు ఉపయోగపడుతుందన్నారు. తద్వారా విదేశీ విద్యలో తమకు కావలసిన సందేహాలను నివృఎత్తి చేసుకునేందుకు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తమ హెచ్ ఎస్ సి ద్వారా కళాశాలలో చేపడుతున్న వివిధ వర్క్ షాపులు , సెమినార్స్, విద్యార్థుల సాధకారితలపై వివరంగా తెలిపారు. ఈ ఎక్స్పో ద్వారా విద్యార్థులు విదేశీ యూనివర్సిటీలో అడ్మిషన్ పొందే విధానం, స్కాలర్షిప్స్ మరియు అక్కడ వారి భవిష్యత్తు అవకాశాల గురించి వివరంగా విదేశీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడల్పీ యూనివర్సిటీ, అక్లాండ్ యూనివర్సిటీ,మసాచూట్ యూనివర్సిటీల నుంచి వచ్చిన ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు, వివిధ విభాగాలు హెచ్వోడిలు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఈద్ మిలాద్-ఉన్-నబీ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉంది

## ఎమ్మెల్యే వివేకానంద

జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఇస్లాం మతంలో ఈద్ మిలాద్-ఉన్-నబీ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, ధయ, ధర్మమార్గాన్ని ఎలా గడపాలో ప్రజలకు బోధించిన గొప్ప మహనీయుడు మహమ్మద్ ప్రవక్త అని, ముస్లిం సోదరులు ఈద్ మిలాద్ ఉన్ నబీ వె దుకలను భక్తి ప్రపత్తులతో జరువుకోవాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గురువారం 128 - చింతల్ డివిజన్ రొడా మేస్త్రి నగర్ లోని హాజీ అలీ మస్జిద్ వద్ద నిర్వహించిన మిలాద్ ఉల్ నబీ వేడుకలకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ ఇస్లాం మత స్థాపకులు ప్రవక్త మహమ్మద్ పుట్టినరోజును పండుగగా నిర్వహించుకున్న రోజే మిలాద్ - ఉల్- నబీ అని తెలియజేశారు. ఈ సంధర్భంగా ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, మసీద్ పెద్దలు అధ్యక్షులు సదర్ రషీద్ భాయ్, ఉస్మాన్ భాయ్, మసీద్ ఇమామ్ సయ్యద్



రియాజ్, మిలాద్ కమిటీ అధ్యక్షులు సలీం బాయ్, ఫిరోజ్ భాయ్, సయిూద్ బాయ్, సీనియర్ నాయకులు మాక్సూద్ అలీ, వహీద్ అలీ, నిజాం భాయ్, యూనుస్ భాయ్, శౌకత్ అలీ, దుర్గా రావ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ మంత్రికి వినతి పత్రం అందజేసిన యూనియన్ నాయకులు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి ఆధ్వర్యంలో టీజీఎస్ ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి యు సి కె.రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శి, డి.గోపాల్ అడిషినల్ జనరల్ సెక్రటరీతో మినిస్టర్ క్వాటర్స్ లో గురువారం కలిశారు. ఆర్టీసీ కార్మికుల ప్రధాన సమస్యలను మంత్రి దృూఎష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఆర్టీసీ కార్మికులకు చెల్లించాల్సిన బాండ్ డబ్బులు మిగిలి పోయిన వారికి చెల్లించే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. వీలీనం పైన మరియు యూనియన్ల వునరుద్దరణతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి తో మాట్లాడి పరిష్కార ప్రయత్నం చేస్తానని పొన్నం ప్రభాకర్ గౌడ్ రవాణా శాఖా మాత్యులు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ సలహాదారు వేమ్ నరేందర్ రెడ్డి ని తెలంగాణ సచివాలయంలో కె. రాజి రెడ్డి ప్రధాన కార్యదర్శి నాయకత్వంలో కలిసి ఆర్టీసి కార్మకుల సమస్యలపై వివరించడం జరిగింది. వేమ్ నరేందర్ రెడ్డి అతి తొందరలోనే సమస్యలను ముఖ్యమంత్రి మరియు పొన్నం ప్రభాకర్ దృూఎష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. వారితో మాట్లాడి సమావేశం ఏర్పాటు చేయిస్తానని ముఖ్యమంత్రి సమక్షంలో ఈ వినతి పత్రం లోని సాధ్యమైన సమస్యలు పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తానని వేమ్ నరేందర్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

# ఎస్ బ్యాంక్, పైసా బజార్ ఆధ్వర్యంలో.. పైసా సేవ్' క్యాష్ బ్యాక్ క్రెడిట్ కార్డ్ ప్రారంభం

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : ఎస్ బ్యాంక్, పైసాబజార్ ఆధ్వర్యంలో 'పైసాసేవ్' క్యాష్బ్యాక్ క్రెడిట్ కార్డ్స్ ప్రారంభించాయి. క్రెడిట్, ఉచిత క్రెడిట్ స్కోర్ ప్లాట్ఫారమ్ పైసాబజార్, భారత్లో ఆరో అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు ఎస్ బ్యాంక్ ఈ విషయంలో భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. పైసాసేవ్ క్రెడిట్ కార్డ్ ఆన్లైన్, ఆఫ్లైన్లో రోజువారీ కొనుగోళ్లపై గణనీయమైన క్యాష్బ్యాక్ను అందించనుంది. తరచూ కొనుగోలు చేసే వారికి రివార్డ్ అందించడానికి ఇది రూపొందించబడింది. అమెజాన్, మింత్రా, ఫ్లిప్కార్ట్, నైకా, స్విగ్గీ, జుమాటో, టాటా క్లిక్, అజియా వంటి ప్రముఖ ప్లాట్ఫారమ్లలో ఆన్లైన్ కొనుగోళ్లపై మూడు శాతం క్యాష్బ్యాక్ కలదు. ఆన్లైన్ లావాదేవీలపై నెలవారీ క్యాష్బ్యాక్ పరిమితి రూ. 5,000 చేరుకున్న తర్వాత, తదుపరి ఆన్లైన్ కొనుగోళ్లపై 1.5 శాతం క్యాష్బ్యాక్ పొందుతారు. స్టోర్లో లావాదేవీలతో సహా అన్ని ఆఫ్లైన్ కొనుగోళ్లపై అపరిమిత 1.5 శాతం క్యాష్బ్యాక్ ఉంది. అన్ని ఇంధన స్టేషన్లలో ఒక శాతం ఇంధన సర్ఛార్జ్ మినహాయింపు కలదు. పైసాసేవ్ క్రెడిట్ కార్డ్ కస్టమర్లు ఖర్చు చేస్తున్నప్పుడు ఆదా చేయడానికి సులభమైన మార్గాన్ని అందిస్తుంది. ముఖ్యంగా ఆన్లైన్ లావాదేవీలపై క్యాష్బ్యాక్ మూడు శాతం ఉంటుంది. ప్రముఖ ఈ కామర్స్ సైట్లలో షాపింగ్ చేసినా లేదా ఫిజికల్ స్టోర్లలో చెల్లించినా, కార్డ్ దాని అపరిమిత క్యాష్బ్యాక్ ఫీచర్ ద్వారా స్థిరమైన పొదువులు కలవు. కస్టమర్లు దరఖాస్తు చేస్తున్నప్పుడు వర్చువల్ ఎస్ బ్యాంకు రూపే క్రెడిట్ కార్డ్ని ఎంచుకోవచ్చు. యూపీఐ చెల్లింపులను సజావుగా చేయడానికి వీలు కల్పిస్తుంది. కార్డ్ యుటిలిటీని మరింత విస్తరిస్తుంది. వినియోగదారులు ఒక




సంవత్సరంలో రూ. 1.2 లక్షల ఖర్చు చేస్తే, రెండో సంవత్సరం రూ. 499 వార్షిక రుసుం మినహాయింపు కలదు. ఈ సందర్భంగా ఎస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్స్ అండ్ మర్చంట్ అక్వైరింగ్ కంట్రీ హెడ్ అనిల్ సింగ్ మాట్లాడుతూ పైసాబజార్తో మా భాగస్వామ్యం వినియోగదారుల రోజువారీ అవసరాలను తీర్చే క్రెడిట్ కార్డ్ అందించడానికి అన్నారు. పైసాసేవ్ క్రెడిట్ కార్డ్ ఆన్లైన్, ఆఫ్లైన్ లావాదేవీలకు క్యాష్బ్యాక్ ప్రయోజనాలు అందిస్తుందన్నారు. కస్టమర్లు సాధారణ కొనుగోళ్లపై మరింత ఆదా చేయడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పైసాబజార్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో నవీన్ కుక్రేజా మాట్లాడుతూ వినియోగదారుల అవసరాలను తీర్చగల డిజిటల్ ఉత్పత్తులను బలోపేతం చేయడం లక్ష్యమన్నారు. ఎస్ బ్యాంక్తో మా తాజా ఆఫర్ ఆ దిశలో మరో అడుగు అన్నారు. పైసాసేవ్ కార్డు యువ భారత్ కోసం రూపొందించబడిందని తెలిపారు.



కాప్రా,మేజర్ న్యూస్..చర్లపల్లి డివిజన్ పరిధిలోని అదర్శనగర్ కాలనీ ఎఎన్ సి యూత్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గురువారం స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మండపం నిర్వహాకులు కార్పొరేటర్ బొంతు శ్రీదేవిని,నాయకులు నాగిళ్ల బాల్ రెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.




అభినందనఃబీసీ కుల సంఘాల జేఏసీ ఛైర్మెన్ కుందారం గణేషాచారి నూతన పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను రవీంద్రభారతిలో సన్మాని ంచారు .కా మారెడ్డి బీసీ డిక్లరేషన్ పూర్తిస్థాయిలో అమలు చేయాలని గణేషాచారి సూచి ం చారు. బీసీ కులగణన పూర్తిఅయ్యాకే స్థానిక సంస్థల ఎన్నికలు జరిపి ంచాలని గణేషాచారి ఈ సందర్భంగా సూచించారు.

**-ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : 11కేవీ సాయినగర్ ఫీడర్లో నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వివిఎన్ఆర్ కోలేజ్, వాసవి అర్బన్, వివిఎన్ఆర్ పాఠశాల ప్రాంతాలలో విద్యుత్తు నిలిపివేయబడుతుందని బాచుపల్లి ఏఈ శాంత కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# బీఆర్ఎస్ నేతలు ముందస్తు అరెస్ట్




చందానగర్,మేజర్ న్యూస్ ; చందానగర్,మేజర్ న్యూస్ ; రుణ మాఫీ కాని రైతుల కోసం ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ అధినేత గురువారం చలో ప్రజాభవన్ కు పిలువునిచ్చింది. ఈ నేపథ్యంలో శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మిద్దెల మల్లారెడ్డి,గుర్ల తిరుమల్లేష్,ప్రతాప్ రెడ్డి ఉమేష్ తదితరులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి చందానగర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## తొలి దశ ఉద్యమ యోధుడు మాధవరెడ్డి : నర్సారెడ్డి భూపతిరెడ్డి




దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావాలని తొలివిడత ఉద్యమంలో మేడ్చల్ మండలం నుంచి పోరాడిన ఉద్యమకారుడు సింగిరెడ్డి మాధవరెడ్డి అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. గురువారం స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ ఉద్యమకారుడు సింగిరెడ్డి మాధవరెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, వికారాబాద్ జిల్లా పరిషత్ ఛైర్మన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులతో కలిసి నర్సారెడ్డి భూపతిరెడ్డి సింగిరెడ్డి మాధవరెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

## 'రామదాసు సాహితీ' ఆధ్యాత్మిక పుస్తకాల ఆవిష్కరణ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః రామదాసు సాహితీ కళాసేవాసంస్థ(నేలకొండపల్లి సుర్దేపల్లి) వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ దూత రామకోటేశ్వరరావు ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల కవులు తిరుపతమ్మ అమ్మవారిపై రాసిన కవిత్వ పుసకాన్ని ఆవిష్కరించారు. మాజీ మంత్రి నెట్టెం రఘురాం, పెనుగంచిప్రోలు తిరుపతమ్మ ఆలయ ఛైర్మెన్ జంగాల శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 1గోపయ్య సమేత శ్రీలక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి చరితం(డా.దూత రామకోటేశ్వరరావు),రెండు తెలుగు రాష్ట్రాల కవులు రాసిన కవిత్వం తిరుపతమ్మ అమ్మవారి చరిత్ర 2.శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దివ్య కథనం(మోదేపల్లి శీనమ్మ) 3.సన్నాఫ్ క్రిష్ణ(శ్రీకృష్ణుని దివ్యచరితం,డాక్టర్ దూత రామకోటేశ్వరరావు)4.శివోహం(దూత రామకోటేశ్వరరావు) అనే ఆధ్యాత్మిక పుస్తకాలను ఆవిష్కరించారు. ముక్కాసత్యనారాయణ, మోటూరి నారాయణరావు, సాధనాల వెంకటస్వామి నాయుడు, బి.శ్రీనివాస్ గౌరీపతిశాస్త్రి, భీమా శ్రీనివాసరావు అతిథులుగా పాల్గొన్నారు.వీధి దుర్గారావు, గింజపల్లి రమేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 50మందికిపైగా కవులను సంస్థ ఆత్మీయంగా సత్కరించింది. ఈమేరకు సంస్థ వ్యవస్థాపకులు దూత రామకోటేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు.



కాప్రా,మేజర్ న్యూస్..చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ టాటా మోటార్స్ లో నూతన వెహికల్ టాటా కర్వ్ ను గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్,టాటా మోటార్స్ షోరూం యాజమానులు పాల్గొన్నారు.

# మిలాద్ ఉన్ నబీ పండగ సందర్భంగా ముస్లిం సోదరుల ప్రధాన కూడళ్లలో ర్యాలీలు

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయినపల్లి డివిజన్ పరిధిలో మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకుని ప్రధాన రహదారుల్లో ముస్లిమ్ సోదరులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొన్నారు. మహ్మద్ ప్రవక్త జన్మదిన దినోత్సవం సందర్భంగా ఓల్డ్ బోయినపల్లి డివిజన్ పరిధిలోని పెద్ద మసీదులో ప్రార్థనలు నిర్వహించి గురువారం మత పెద్దలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం వాటర్ బాటిల్స్, పళ్ళ రసాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు పండుగలు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోమైనార్టీ సెల్ అధ్యక్షులు గౌసుద్దీన్ , నరేందర్ గౌడ్, ఇర్ఫాన్,మక్కల నర్సింగరావు, కర్రె జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# 23న భవన నిర్మాణ కార్మికుల చలో హైదరాబాద్

▶▶ ఈనెల 23న హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట మహాధర్నా ▶▶ భవన నిర్మాణ కార్మికుల బాధ్యతలు నుండి ప్రభుత్వం తప్పుకోవద్దు ▶▶ భవన నిర్మాణ కార్మికుల ఐక్యవేదిక నేతల వెల్లడి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పగించి ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పుకోవాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల ఐక్యవేదిక నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐక్యవేదిక నేతలు వంగూరు రాములు, అనురాధ, కామెళ్ళ ఐలన్న, అన్వేష్ కుమార్, చిన్నారావులు మాట్లాడారు. ఈనెల 23న ప్రభుత్వ తీరును నిరసిస్తూ హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట మహా ధర్నాను నిర్వహించనున్నామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న 25 లక్షల భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ కార్మికుల నిధులను దారి మళ్లించకుండా కార్మికుల సంక్షేమం కోసమే ప్రభుత్వం ఖర్చు చేయాలని కోరారు. సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణం, సహజ మరణం, శాశ్వత అంగవైకల్యం, పాక్షిక అంగవైకల్యం వంటి నాలుగు సంక్షేమ పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలని తెలిపారు. ఆగస్టు 21న ఇన్సూరెన్స్ కంపెనీలను టెండర్లకు ఆహ్వానించి వెల్ఫేర్ బోర్డు ఆమోదంతోనే టెండర్లను పిలుస్తున్నట్లుగా అసత్యాలను వెల్లడించడం ప్రభుత్వానికి తగదని విజ్ఞప్తి చేశారు. వెల్ఫేర్ బోర్డు నిధులను బిల్డింగు కార్మికులకు అందకుండా ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచి పెట్టాలని



చూడడం కాకులను కొట్టి గద్దలకు వేసినట్లుగా ఉంటుందని ఆవేదన చెందారు. 1996 భవన నిర్మాణ కేంద్ర కార్మికుల చట్టం ప్రకారం వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని కార్మిక సంఘాల ప్రతినిధులతో నియమించి బోర్డు నిధులను ఖర్చు చేయాలని వెల్లడించారు. గతంలో అడ్వైజరీ కమిటీని నియమించకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం, తమ నిధులను ఇష్టానుసారంగా వివిధ పథకాలకు మళ్లించి దుబారా చేసినట్లు చెప్పారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైన భవన నిర్మాణ కార్మికులకు అండగా నిలవాలని వారు పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న కార్మికులు ఈనెల 23న చలో హైదరాబాదు ధర్నాకు కదిలి రావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.





అల్లాపూర్ డివిజన్లో సబ్దార్ నగర్లో మిలాద్ ఉన్ నబి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మైనారిటీ సెల్ అధ్యక్షులు గౌసుద్దిన్...ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో మిలాద్ ఉన్ నబి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మైనార్టీ సెల్ అధ్యక్షులు గౌసుద్దీన్ , నరేందర్ గౌడ్, ఇర్ఫాన్,మక్కలా నర్సింగ్, జంగయ్య, హమీద్, రియాజ్, రఫీక్, సలీమ్, అధిక సంఖ్యలో ముస్లిం సోదరలు పాల్గొన్నారు. – అల్లాపూర్, మేజర్ న్యూస్

### రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి పనులను

# త్వరితగతిన పూర్తి చేయాలి

### కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని రిక్షా పుల్లర్స్ కాలనీ కమ్యూనిటీ ఆల్ ఎక్స్టెన్షన్ పనులను, వివేకానంద నగర్ కాలనీ సొసైటీ ఆఫీస్ బ్యాక్ సైడ్ వేసిన సిమెంట్ రోడ్డు, బాగ్ అమీర్ హెచ్పీ పెట్రోల్ బంక్ నుండి కూకట్ పల్లి రామాలయం రసదాదారిలో వేసిన రోడ్డును కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జరుగుతున్న పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఈ మేరకు వేసిన సిమెంటు రోడ్లకు క్యూరింగ్ చేయించి ప్రజలకు అందుబాటులో తీసుకురాలని ఏఈ ఆశ కు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లింగయ్య, ప్రవీణ్, పరశురాములు, మహేందర్, రవీందర్రావు, శ్రీరామ్ పాల్గొన్నారు.

# రైసింగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని దర్శించుకున్న ఎమెల్సీ శంభీపూర్ రాజు



దుందిగల్ మేజర్ న్యూస్ : వినకాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గురువారం బౌరంపేట్ లో రైసింగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమెల్సీ, శంభీపూర్ సందర్శించారు. ఈ సందర్భంగా వినాయకుడుకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరికీ మంచి జరగాలని ఆ విఘ్నుషుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, కౌన్సిలర్ విష్ణు వర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్, పోలీస్ గోవింద్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్లు భీమ్ రెడ్డి, సత్తి రెడ్డి, వార్డు ప్రెసిడెంట్ ఎస్, మహిపాల్ రెడ్డి, రైసింగ్ యూత్ సభ్యులు పీసరీ వెంకట్ రెడ్డి, పీసరి తిరుపతి రెడ్డి, అక్షయ్ రెడ్డి, రాకేష్ ముదిరాజ్, అభిషేక్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగిరెడ్డి మాధవరెడ్డి 15వ వర్ధంతికి ఘనంగా నివాళులర్పించిన కొప్పిశెట్టి, గంధం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర లో ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు తొలిదశ తెలంగాణ ఉద్యమ కారుడు కీర్తిశేషులు సింగిరెడ్డి మాధవ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆహ్వానం మేరకు గురువారం కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తో పాటు గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్, కెపిహెచ్బి డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంటా శ్రీనివాస్ గౌడ్, సుబ్బు నాయుడు, రాజేష్ యాదవ్, రవి, చిట్టిబాబు, చలపతిరావు, వీరాంజనేయ, షణ్ముఖం, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

### - డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



డిప్యూటీ సిటీ ఇన్చార్జ్ మేజర్ న్యూస్: ఈరోజు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి కలిసి మనికేశ్వర్ నగర్ లో ఈ ఎఫ్ ఎల్ యూనివర్సిటీ నిర్వహించిన "స్వచ్ఛతా హీ సేవా" కార్యక్రమంలో పాల్గొన్నారు."స్వచ్ఛతా హీ సేవా" ఉద్యమం ప్రధానంగా ప్రజల్లో శుభ్రతపై అవగాహన కల్పించి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్రను గుర్తు చేస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా పౌరులందరికీ తమ చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచడం, వాతావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ఎంత ముఖ్యమో తెలియజేయబడుతోంది.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలతా శోభన్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ఉద్యమం మన సమాజానికి ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ దానిలో భాగస్వాములు కావాలని కోరారు.

## మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరణ యోగ్యం : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : చెడుని విడనాడి మనిషి సన్మార్గంలో నడిపించిన మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరణ యోగ్యమన్నారు. ప్రపంచంలో శాంతి పూర్వక మానవ సమాజాన్ని నెలకొల్పేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గురువారం చింతల్ డివిజన్ రోడా మేస్త్రి నగర్ మజీద్ అక్సా, జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్, గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్ లలో జరిగిన మిలాద్ ఉన్ నబి వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇస్లాం మత స్థాపకులు మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా నిర్వహించుకున్న మిలాద్ ఉన్ నబి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులందరికీ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జహంగీర్ భాయ్, బండి శ్రీనివాస్ గౌడ్, సయ్యద్ రషీద్, అఫ్జల్, జహంగీర్, తౌసీఫ్, షాకీర్, మధు, జమీల్, జఫ్ఫార్ తదితరులు పాల్గొన్నారు.

# ‘శ్రీదామోదరం సంజీవయ్య’ బుర్రకథ పుస్తకావిష్కరణ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ఃసాయుధ పోరాటాన్ని తెలంగాణలో వ్యాప్తం చేయడానికి బుర్రకథ శక్తివంతమైన ఆయుధంగా పనిచేసిందని ప్రముఖ సాహితీవేత్త డా.ఏనుగు నరసింహారెడ్డి అన్నారు.పాలడుగు నాగయ్య రచించిన ‘శ్రీదామోదరం సంజీవయ్య బుర్రకథ’ ను పాలడుగు నాగయ్య కళాపీఠం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ఆవిష్కరించారు.గంటా మనోహర్‌రెడ్డి, డా.నాళేశ్వరం శంకరం(తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు) , కోయి కోటేశ్వర రావు(సిటీకాలేజీ), రంగస్థల నటుడు,సమాజ సేవకుడు దామోదరం నాగేందర్ (దామోదర్ సంజీవయ్య అన్న కుమారుడు), డా.అవ్వారు వే ఙు ఓయూ (ఓబీసీ జేఏసీ ఛైర్మెన్) అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పాలడుగు సరోజినీదేవి .పిబేసాబ్ ముఖ్యఅతిథిగా హాజరైన డా.ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ పాలడుగజీ నాగయ్య ను పునః ప్రతిష్ట చేస్తున్న సరోజినీదేవిని ఆయన ప్రశంసించారు. మద్యనిషే దంపై మరో ఉద్యమం రావాలని డా.ఏనుగు నరసింహారెడ్డి అన్నారు.ఎంతో మంచి రచయితలు మనకు ఉన్నారని కవిసమ్మేళనంలో ఓ కవయిత్రి సూచించిన్నట్లు ప్రపంచజ్ఞానాన్ని మన తెలుగులోకి తీసుకువచ్చే ప్రయిత్నం జరగాలని అన్నారు. ఎన్నికలకు డబ్బుకు ఉన్న లంకెను తొలగించినపుడే అట్టడుగు వర్గాల నుండి నేతలు రాజకీయంగా ఉన్నత పదవులను పొందుతారని డా.ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. కవి, మంచి వక్త దామోదరం సంజీవయ్య అని ఆయన పేర్కొన్నారు. నాళేశ్వరం శంకరం మాట్లాడుతూ జానపద సాహిత్యాన్ని ,కళలను మనం కాపాడుకోవాలని కోరారు. సంప్రదాయ సాహిత్యం , కళలు జానపదాన్ని తొక్కివేసాయని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. కోయి కోటేశ్వరరావు మాట్లాడుతూ దామోదరం సంజీవ య్య జీవితం గొప్ప వ్యక్తిత్వవికాసాన్ని కల్గిస్తుందని అన్నారు. పాలడుగు నాగయ్య సాహిత్యంపై ఎన్నో పరిశోధనలు రావాలని, తనవంతుగా పరిశోధ కులకు పాలడుగు సాహిత్యాన్ని తాను సూచించనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కవిసమ్మేళనం జరిగింది.

# టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌ను సత్కరించిన టిపిసిసి కార్యదర్శి జమాల్‌పూర్ బందూలాల్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.పి.సి.సి.అధ్యక్షులుగా బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ పదవి ప్రమాణం చేసిన నేపథ్యంలో టి.పి.సి.సి.కార్యదర్శి జమాల్‌పూర్ బందూలాల్ మర్యాద పూర్వకంగా గాంధీభవన్‌లో టి.పి.సి.సి. నూతన అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌నుకల్సి శాలువాకప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జమాల్‌పూర్ బందూలాల్ మాట్లాడుతూ టి.పి.సి.సి.అధ్యక్షులుగా బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను నియమంచడంవల్ల,బి.సి.లకు పెద్దపీఠం వేసినట్లు అయిందని,కాంగ్రెస్ పార్టీ బి.సి.ల పక్షపాతి అని నిరూపించేందుకు టి.పి.సి.సి.అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించడమే తగిన సాక్ష్యమన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి, టి.పి.సి.సి. అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌లుకల్సి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మరింత పూర్వ వైభవంను తీసుకురావడమేగాక, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను శరవేగంగా తీర్చి,రాష్ట్ర ప్రజల ఆదరణను చూరగొంటుందన్నారు. పదేళ్ళ బి.ఆర్.ఎస్. పాలనపట్ల రాష్ట్ర ప్రజలు విసుగెత్తిపోయి,కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టడంతో, సి.ఎం. ఏ.రేవంత్‌రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే వంద రోజుల్లో ఆరు గ్యారంటీ పథకాలను అమలుచేసి,సరికొత్త రికార్డును సృష్టించారని ఆయన గుర్తు చేశారు. సి.ఎం. ఏ. రేవంత్‌రెడ్డి,టి.పి.సి.సి.అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ సారధ్యంలో రాష్ట్ర అభివృద్ధితోపాటు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజల చెంతకు తీసుకువచ్చేందుకు తమ వంతు కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు.

# మియాపూర్‌లోని హెచ్ఎంటి,శ్రీలక్ష్మి నగర్ కాలనీలో సమస్యలను పరిష్కరించండి

## కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌కు వినతి పత్రం అందజేసిన కాలనీ సభ్యులు



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ హెచ్ఎంటి,శ్రీలక్ష్మి నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ గురువారం డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ను ఆ కాలనీ అసోసియేషన్ సభ్యులు కోరారు.ఈ మేరకు ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలలో అసంపూర్తి మిగిలిపోయిన రోడ్లనిర్మాణం పనులను పూర్తిచేయాలని, మంచినీటి వసతిని మెరుగుపర్చాలని,భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణం పనులు చేపట్టాలని కార్పొరేటర్ ను కోరారు.ఈ క్రమంలో సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ డివిజన్ లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో కాలనీలో నెలకొన్న సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి కాలనీ, శ్రీ లక్ష్మీ నగర్ కాలనీల వాసులు దేవేందర్ రావు, విరుపాక్షయ, అద్దంకి బాలు చౌదరి,బి ఆర్ చౌదరి పాల్గొన్నారు.

# గ్లోబల్ పీస్ అవార్డు 2024కు ఎంపికైన సీనియర్ జర్నలిస్ట్ పిల్లే రామచందర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గత 30 సంవత్సరాలుగా పత్రికా రంగంలో విశేషంగా కృషి చేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ పిల్లే రామచందర్ కు గ్లోబల్ పీస్ అవార్డు- 2024 ను అంతర్జాతీయ శాంతి దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 21న తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ స్వచ్ఛంద సేవా సంస్థ అందజేయనున్నది. షంషీర్ జంగ్ లోని శారద విద్యాలయం జూనియర్ డిగ్రీ పీజీ కళాశాలలో ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ గురువారం పత్రికా ప్రకటనలో తెలిపారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ ఎమ్మెల్సీ మరియు మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండ ప్రకాష్ విచ్చేస్తారని తెలిపారు. వీరితోపాటు ఛత్రినాక డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ చంద్రశేఖర్ మరియు అమెరికా సంస్థ అయిన అమీర్ పీస్ ఫౌండేషన్ అధ్యక్షులు ఫారుకలి ఖాన్ లు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు .ఉదయం 10 గంటలకు బేలా చందులాల్ సుధా టాకీస్ నుండి భారీ శాంతి ర్యాలీ ప్రారంభించి, అనంతరం11గంటలకు కళాశాలలో జరుగే సభా కార్యక్రమంలో అవార్డులు ప్రధానం చేయనున్నట్లు పేర్కొన్నారు.సీనియర్ పాత్రికేయులు వింజమూరు వెంకటాచారి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కన్వీనర్ గోగులమంద స్వరూప రాణి ,ఉస్మానియా యూనివర్సిటీ పర్యావరణ శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సయ్యద అజీ మున్నిసలకు సైతం గ్లోబల్ పీస్ అవార్డు 20 24 ను అందజేయనున్నట్లు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ స్పష్టం చేశారు.

# సీతాఫల్‌మండి డివిజన్‌లో పరిమితులు లేని నిర్మాణం

## ఫిర్యాదులపై వెళ్లిన చైన్‌మెన్‌కు బెదిరింపులు..
## నోరు మెదుపని ఉన్నతాధికారులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు ఏ అధికారికి చెప్పినా ఫిర్యాదు లుచేసినా అక్రమ నిర్మాణాలు మట్టుకు ఆగడం లేదు. నామాలగుండు నుండి చిలకలగూడా వెళ్లే దారిలో ఎటువంటి అనుమతులు లేకుండా గ్రౌండ్ +2 అంతస్థులకు ప్రభుత్వ అనుమతులు తీసుకొని పార్కింగు స్థలంలో షటర్ లు నిర్మించి, పైన అనుమతులు లేని అంతస్తు నిర్మించారు. ఎన్నిసార్లు అనుమతులు లేని షటర్‌లపై వార్తలు వచ్చినా అధికారులు మాత్రం నోటీసులు నిర్మాణదారునికి ఇచ్చినా కూడా అది మాత్రం నిర్మాణిన్ని ఆపకుండా కొనసాగిస్తూ ఫిర్యాదులపై వచ్చిన అధికారులను స్థానిక చోటామోటా గల్లీ నాయకులతో రౌడీలతో బెదిరిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు స్థానిక చోటామోటా గల్లీ నాయకులతో, రౌడీలతో, బెదిరిస్తున్నారని ఒక అధికారి తెలిపారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఈ నిర్మాణం పై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రామాయణ్ మేళా చీఫ్ కన్వీనర్‌గా గోవింద్ రాఠి నియామకం



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః రాజస్తాని ప్రగతి సమాజ ఆధ్వర్యంలో ప్రతి ఏటా దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నాంపల్లిలోని ఏగ్జిబిషన్‌లో నిర్వహించే రామాయణ్ మేళాకు చీఫ్ కన్వీనర్‌గా గోవింద్ రాఠి నియమితులయ్యారు. ఈ మేరకు గురువార ం సుల్తాన్‌బజార్‌లోని సమాజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సమాజ్ అధ్యక్షులు కమల్ నారాయణ అగర్వాల్ మాట్లాడుతూ ఈసారికూడ 52వ రామాయణ్ మేళాను పెద్ద ఏత్తున నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ మేళాకు నూతన చీఫ్ కన్వీనర్‌గా గోవింద్‌రాఠిని నియమించడం జరిగిందన్నారు. మేళాను దిగ్విజయంగా అందరుకల్సి తమవంతు సహాయ సహకారాలు అందజేయాలని ఆయన కోరారు.

# ప్రతి ఒక్కరూ స్వచ్ఛత ఉద్యమంలో భాగం పంచుకోవాలి

## డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ ప్రతి ఒక్కరూ స్వచ్ఛత ఉద్యమంలో భాగం పంచుకోవాలని, ప్రతి గ్రామం, వీధి, పట్టణం అంతటా స్వచ్ఛతను పాటించాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ సూచించారు. గురువారం నిజాంపేట్ మున్సిపల్ పరిధిలో నిజాంపేట్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో స్వచ్ఛత హి సేవ – 2024 కార్యక్రమములో ముఖ్య అతిధులుగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు రోడ్లపై ఎక్కడ చెత్త వేయకుండా, అదేవిధంగా ప్లాస్టిక్ కవర్లు వాడకం నిషేదించే దిశగా అవగాహనా కల్పించారు. తడి పొడి చెత్త విభజన, ఎప్పటికపుడ్డు పరిసర ప్రాంతాల పరిశుభ్రత, వంటి ప్రధాన అంశాలను వారికీ సూచించారు. అలాగే మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులతో కలిసి స్వచ్ఛ ప్లేడ్జ్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రఘునాథ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సుకృఎత రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ విజయ భాస్కర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రార్ధబ్ సింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఎంఎస్ డెంటల్ హాస్పిటల్లో న్యూరోమస్కులర్ డెంటిస్ట్రీ స్పెషాలిటీ ప్రారంభం




## - ముఖ నొప్పులకు సరికొత్త పరిష్కారం

సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఎఫ్ఎంఎస్ డెంటల్ హాస్పిటల్ (జూబ్లీహిల్స్)లో న్యూరోమస్కులర్ డెంటిస్ట్రీ స్పెషాలిటీ సేవలను గురువారం ప్రారంభించారు. దీనిని ముఖ నొప్పులకు సరికొత్త పరిష్కారంగా చెప్పొచ్చు. ఆధునిక దంత వైద్యంలో పళ్లు పాడవడం తదితర సంప్రదాయ సమస్యలు, టెంపోరో మ్యాండిబులర్ జాయింట్ (టీఎంజే) రుగ్మతలలో క్లిష్టమైన పరిస్థితులను పరిష్కరించడానికి అభివృద్ధి చెందింది. దీనిలో ఒక ప్రత్యేక రంగం న్యూరోమస్క్యులర్ డెంటిస్ట్రీ. పళ్ళు, దవడలు, కండరాలు, నరాల మధ్య ఉన్న సంబంధాలను పరిశీలిస్తుంది. న్యూరోమస్క్యులర్ డెంటిస్ట్రీ ప్రధానంగా దవడ, పళ్ళను సరిగా ఉంచడం, సరైన బైటు, ఒత్తిడిని నిర్ధారించడంపై దృష్టి సారిస్తుంది. టెంపోరో మ్యాండిబులర్ జాయింట్ రుగ్మతలతో బాధపడుతున్న చాలా మంది నోటిని మూసేటప్పుడు అసహజమైన దవడ కదలికలు అనుభవిస్తారు. ఇది స్థిరమైన బైటు కోసం ప్రయత్నం చేస్తుంది. ఇది కండరాలపై ఒత్తిడి, నొప్పిని కలిగిస్తుంది. ఈ సందర్భంగా ఎఫ్ఎంఎస్ డెంటల్ హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ డాక్టర్ పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ న్యూరోమస్కులర్ డెంటిస్ట్రీ అనేది దంతవైద్యంలో ఒక కొత్త రంగం అన్నారు. ఈ రంగంలో మా అంకితభావం ఎనలేనిదన్నారు. మా దగ్గర అత్యంత అనుభవజ్ఞులైన బృందం కలదన్నారు. వీరంతా అంతర్జాతీయంగా శిక్షణ పొందిన వారన్నారు. అనేక సంవత్సరాలుగా విస్తృతమైన అనుభవాన్ని సాధించారన్నారు. ఇది టెంపోరో మాండిబ్యులర్ జాయింట్ (టీఎంజే) రుగ్మతలు, ఒరోఫేషియల్ నొప్పికి చికిత్స చేయడంలో ముందంజలో ఉంచిందన్నారు. నిబద్ధత, నైపుణ్యంతో ఇప్పటికే వందలాది మంది రోగులకు ప్రయోజనం చేకూర్చిందన్నారు. అత్యాధునిక సాంకేతికత, విస్తృతమైన వైద్య పరిజ్ఞానంతో దంత వైద్యంలో ముఖ్యమైన నాడీ కండరాల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరిస్తుందని తెలిపారు.

న్యూరోమస్కులర్ డెంటిస్ట్రీలో టెంపోరో మాండిబ్యులర్ జాయింట్ రుగ్మతలు, దవడ కదలిక సమస్యలు మాత్రమే కాకుండా న్యూరోపతిక్, న్యూరోవాస్కులర్ నొప్పి, తలనొప్పి, నిద్ర వంటి ఒరోఫేషియల్ నొప్పి రుగ్మతలు కూడా ఉంటాయన్నారు. ఓఎఫ్పీ లక్షణాలు తలనొప్పి, మెడ నొప్పి, చెవి నొప్పి, దంత అసౌకర్యం, ముఖం మంట, దవడ నొప్పిని కలిగి ఉంటుందన్నారు. టిన్నిటస్ (చెవులలో రింగింగ్), మైకం, కండరాల సమన్వయం లేదా అసాధారణమైన దురద, తల, మెడలో జలదరింపు వంటి వైవిధ్య లక్షణాలు ఉండవచ్చన్నారు. స్లీప్ అప్నియా అనేది ఒక వ్యక్తి నిద్రలో కనీసం 10 సెకన్ల పాటు శ్వాసను పదేపదే ఆపివేయడం అన్నారు. దీని వల్ల ఉక్కిరిబిక్కిరి అవుతుందని, ఊపిరి పీల్చుకోవడంతో కొద్దిసేపటిలో మేల్కొంటారన్నారు. ఇది రాత్రంతా జరుగుతుందన్నారు. ఎఫ్ఎంఎస్ డెంటల్ నిపుణులు రోగి నిద్ర సమస్యలను ప్రశ్నాపత్రాలు, సమగ్ర పరిశీలన ద్వారా అంచనా వేస్తారన్నారు. రాత్రి పూట నిద్ర అధ్యయనాన్ని (పాలిసోమ్నోగ్రఫీ) సిఫారసు చేయవచ్చన్నారు. స్లీప్ అప్నియా కోసం చికిత్స ఎంపికలు తీవ్రత, రోగి ప్రాధాన్యత ఆధారంగా మారుతూ ఉంటాయని చెప్పారు. స్పోర్ట్స్ డెంటిస్ట్రీ అనేది అథ్లెట్లలో ఒరోఫేషియల్ గాయాలను నివారించడం, నిర్వహించడంతో పాటు నోటి ఆరోగ్యం, అక్లూసల్ స్ప్లింట్ అప్లికేషన్‌లను పరిష్కరించడంపై దృష్టి సారించిన కొత్త ప్రత్యేకత అన్నారు. డెంటల్ పవర్ స్ప్లింట్, న్యూరోమస్కులర్ డెంటిస్ట్రీపై ఆధారపడిన ఆర్థోపెడిక్ దవడ, దవడ అమరికను మెరుగుపరచడం ద్వారా అథ్లెట్లకు సహాయపడుతుందన్నారు. ఈ అనుకూల అమరిక ఎగువ శరీర బలాన్ని పెంచుతుందని చెప్పారు. గాయాలను తగ్గిస్తుందన్నారు. ఎఫ్ఎంఎస్ డెంటల్‌లో ముఖం న్యూరోమస్కులర్ డిజార్డర్‌లను నిర్ధారించడానికి, చికిత్స చేయడానికి అధునాతన సాంకేతికత పద్ధతులు ఉపయోగించబడతాయని తెలిపారు. ఈఎంజీ సెన్సార్లు, దవడ ట్రాకర్, బయోజేవీఏ (జాయింట్ వైబ్రేషనల్ అనాలిసిస్), అల్ట్రా లో-ఫ్రీక్వెన్సీ టెన్స్ యూనిట్, అల్ట్రాసౌండ్ థెరపీ, తక్కువ స్థాయి లేజర్ థెరపీ నాడీ కండరాల రుగ్మతలను గుర్తించడానికి, చికిత్స చేయడానికి ఉపయోగిస్తారన్నారు. టీ-స్కాన్ సిస్టమ్ వివరణాత్మక డైనమిక్ అక్లూసల్ కొలతలను అందిస్తుందన్నారు. స్లీప్ అప్నియా కోసం వివిధ ప్రత్యేక ఉపకరణాలను తయారు చేయడంతో పాటు, ఎఫ్ఎంఎస్ డెంటల్ స్లీప్ అప్నియా చికిత్సలో నైట్‌లేస్ ప్రోటోకాల్ కోసం ఫోటోనా ఎస్పీ డైనమిస్‌ను ఉపయోగిస్తుందని తెలిపారు.

## వేలం పాటలో దక్కించుకున్న గణపతి లడ్డును
## టి.పి.సి.సి నూతన అధ్యక్షుడు మహేష్ గౌడ్‌కి అందించిన నారీకేల నరేష్




సోమాజిగూడ/మేజర్ న్యూస్ : ఇటీవల ఖైరతా బాద్ డివిజన్ పరిధిలో నిర్వహించిన గణేష్ ఉత్స వాల ముగింపు అనంతరం భక్తులకు స్వామి వారి వద్ద ఏర్పాటు చేసిన లడ్డు ను వేలం పాట నిర్వహించారు. సదరు వేలం పాటలో స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారీ కేల నరేష్ ఆ లడ్డును అత్యదిక ధరకు లడ్డును పోటీలో దక్కించుకున్నాడు. అనంతరం వినాయకుడి లడ్డు వేలంపాటలో స్వాధీనం చేసుకున్న సోమాజిగూడ డివిజన్ ప్రెసిడెంట్ నారికేళ నరేష్ కుమార్ ఇటీవల టి.పి.సి.సి అధ్యక్షుడు గా ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్ కు బహుకరించారు. మంత్రి సీతక్క , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రోహిణ్ రెడ్డి , ఇతర పార్టీ నాయకుల తో కలిసి లడ్డును నరేష్ కుమార్ మహేష్ గౌడ్ కి అందజేశారు.పార్టీ ఉన్నతికి కృషి చేసేందుకు శుభం కలగాలని కోరుకుంటున్నట్లు.నరేష్ కుమార్ తెలిపారు . కార్యక్రమంలో సోమాజిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దత్త నగర్ బస్తీ దవాఖానాను ఆకస్మికంగా సందర్శించిన కార్పొరేటర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : విష జ్వరాలతో ప్రజలు గజగజ వణుకుతున్న నేపథ్యంలో, దత్త నగర్ బస్తీ దవాఖానాను కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సేవలను ఆరా తీసి, వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం నుంచి అందుతున్న మందులు ,రక్త పరీక్షల కేంద్రాన్ని పరిశీలించారు. ప్రతిరోజు ఓపీలో నమోదవుతున్న రోగుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్, ఇతర సిబ్బంది సమయపాలనను పరిశీలించారు. విష జ్వరాల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, వైద్యులు రోగుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రోగులు బలమైన ఆహారాన్ని తీసుకుంటూ, పరిశుభ్రతను పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం బస్తీ దవాఖానాలను మరింతగా పటిష్టత పరిచేందుకు కట్టుబడి ఉన్నదని చెప్పారు. ప్రజలు ఈ దవాఖానాలను ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# గీతమ్‌లో నాడీ వ్యవస్థ యొక్క ఆధ్యాత్మికతపై వెబినార్





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'నాడీ వ్యవస్థ యొక్క ఆధ్యాత్మికత: ఒత్తిడిని అధిగమించే రహస్య ఆయుధం' అనే అంశంపై గురువారం వెబినార్ నిర్వహించారు. పంజాబ్ కు చెందిన ఎనర్జీ వెల్ నెస్ పర్పస్ కోచ్ లిప్పీ భల్లా, డాక్టర్ నవీన్ కుమార్ కొట్టాకిలు ఈ వెబినార్ లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఒత్తిడిని అధిగమించడం, మానవులు, వ్యవహార సరళిపై నాడీ వ్యవస్థ ప్రభావాలపై వారు మార్గనిర్దేశనం చేశారు. నాడీ వ్యవస్థ చిక్కులను లోతుగా పరిశోధించడం, ఒత్తిడి ప్రతిస్పందనలు, పునరుద్ధరణ ప్రక్రియలు. రెండింటినీ ఎలా నియంత్రిస్తుందో పరిశీలించడం లక్ష్యంగా ఈ వెబినార్ సాగింది. ఇందులో పాల్గొన్నవారు నాడీ వ్యవస్థ రెండు ప్రధాన విభాగాల గురించి తెలుసుకున్నారు. మెదడు, వెన్నుపాముతో కూడిన కేంద్రీయ నాడీ వ్యవస్థ (సీఎన్ఎస్), దాని నుంచి సూచనలను అమలుచేసే, అసంకల్పిత శారీరక విధులను నియంత్రించే పరిధీయ నాడీ వ్యవస్థ (పీఎస్ఎస్) అయిన హృదయ స్పందన రేటు, జీర్ణక్రియ వంటి వాటిని గురించి తెలుసుకున్నారు. సానుభూతి నాడీ వ్యవస్థ (ఎస్ఎన్ఎస్), పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థ (పీఎన్ఎస్) పాత్రలను లిప్పీ భల్లా నొక్కి చెబుతూ, ఎస్ఎన్ఎస్ 'పోరాడు లేదా పారిపో' ప్రతిస్పందనను ప్రేరేపిస్తుందని, పీఎన్ఎస్ కోలుకోవడం, సమతుల్యాన్ని ప్రోత్సహిస్తూ 'విశ్రాంతి, జీర్ణం'ను సులభతరం చేస్తుందన్నారు. భావోద్వేగాలు, ఆహారం, ఆలోచనలు,భావాలు నాడీ వ్యవస్థను ఎలా క్లిష్టంగా ప్రభావితం చేస్తాయనే దానిపై లిప్పీ మరింత విశదీకరిస్తూ, 'మీ మనస్సు భావోద్వేగాలను సృష్టించడమే గాక శరీరం ఒత్తిడిని ఎలా నియంత్రిస్తుంది అనే విషయంలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.శ్వాస ప్రాముఖ్యత లిప్పీ వివరిస్తూ, దానిని భౌతిక శరీరాన్ని మాత్రమే కాకుండా మనస్సు, ఆత్మను కూడా నిలబెట్టే ప్రాణాధార శక్తిగా వర్ణించారు. మన శ్వాసను జాగ్రత్తగా చూసుకోవడం బాహ్య ఉద్దీపన లకు మన నాడీ వ్యవస్థ యొక్క ప్రతిచర్యలను గణనీయంగా ప్రభావితం చేస్తుందని ఆమె నొక్కి చెప్పారు. ఆహ్లాదకరమైన జీవితాన్ని గడపడం: కోసం ధ్యాన మనస్తత్వం, సానుకూల దృక్పథం, విశ్రాంతి పద్ధతులను నేర్చుకోవాలని ఆమె సలహా ఇచ్చారు. ఒత్తిడిని తగ్గించడం ద్వారా మనం మరింత ప్రశాంతంగా జీవించగలమంటూ వె బినార్ ను లిప్పీ భల్లా ముగించారు.గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ అతిథులను స్వాగతించగా, కార్యక్రమ సమన్వ యకర్త డాక్టర్ గటాడి శ్రీకాంత్ వందన సమర్పణ చేశారు. మధ్య మధ్యలో విద్యార్థులను ప్రశ్నిస్తూ, వారంతా ఈ వె బినార్ లో ఉత్సాహంగా పాల్గొనేలా లిప్పీ భల్లా, డాక్టర్ నరేష్ కుమార్లు ప్రోత్సహించారు.

# ప్రతి ఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి : వైస్ ఛైర్మన్ పద్మారావు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవాలని వైస్ చైర్మన్ పద్మారావు అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ డి.పోచంపల్లి 8వ వార్డులో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ పద్మారావు, కమిషనర్ సత్యనారాయణ, స్థానిక కౌన్సిలర్లతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రోడ్లను శుభ్రం చేశారు. ప్లాస్టిక్ వాడొద్దు అని ప్ల కార్డులను ప్రదర్శించారు.అనంతరం వార్డులోని ఉన్న బస్తీ దవాఖానను సందర్శించి స్వచ్ఛతపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్, గోపాల్ రెడ్డి, పాక్స్ వైస్ ఛైర్మన్ నల్తూరి క్రిష్ణ, సీనియర్ నాయ కులు జక్కుల శ్రీని వాస్ యాదవ్, కుంటి నాగరాజు, ఈ శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఈశ్వర్ ముదిరాజ్, మధు, నరేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కేజిఆర్ కన్వెన్షన్‌లో కోలన్ గోపాల్ రెడ్డి మాతృమూర్తి కోలన్ కాంతమ్మ దశదిన కార్యక్రమం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి మాతృమూర్తి కోలన్ కాంతమ్మ ఇటీవల స్వర్గస్తులైన నేపథ్యంలో గురువారం ప్రగతి నగర్ లోని కే.జి.ఆర్. కన్వెన్షన్ లో దశదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ తో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొని, కోలన్ కాంతమ్మ చిత్రపటానికి పులమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బాలాజీ నాయక్, సుజాత, గాజులరామరం 125 డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు విజయ్ రాం రెడ్డి, నాయకులు స్వామి, పాల్గొన్నారు.

# నర్సింగ్ విద్యార్థిని శృతి ది ఆత్మహత్యే

## కేసును ఛేదించిన గచ్చిబౌలి పోలీసులు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలిలోని ఓ హోటల్లో నర్సింగ్ విద్యార్థిని శృాఎతి అనుమానా స్పదంగా మృాఎతి చెందిన విషయం తెలిసిందే. శృాఎతి ఆత్మహత్యకు సంబంధించి పోలీసులు కేసును చేధించారు. శృాఎతిది ఆత్మహత్యేనని, దీనికి ప్రేమ వ్యవహారమే కారణమని పోలీసులు నిర్ధారించారు. హోటల్ గదిలో బీరు తాగిన సమయంలోని ఇరువురి మధ్య పెళ్లి విషయం చర్చకు వచ్చినట్లు పోలీసుల విచారణలో తేలింది. దీంతో జీవన్ పెళ్లికి నిరాకరించడంతో ఇద్దరి మధ్య ఘర్షణ చెలరేగిందని. ఆ తర్వాత జీవన్ పక్కనే ఉన్న తన ఫ్రెండ్ గదికి వెళ్లిపోయాడని పోలీసులు తేల్చారు. అదే సమయంలో శృాఎతి క్షణికావేశంలో గదిలో ఉన్న ఫ్యాన్కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు నిర్ధారించారు.ఇక కేసు విషయానికొస్తే జడ్చర్లకు చెందిన శృాఎతి (23) గత ఆదివారం హైదరాబాద్లో గణేశ్ నిమజ్జన వేడుకలకు చూసేందుకు గాను మోనా, జీవన్ మరో అబ్బాయితో కలిసి వచ్చారు. ఇదే విషయాన్ని తెలిపి రెడ్స్టోన్ హోటల్లో రెండు గదులను తీసుకున్నారు. ఆ తర్వాత శృాఎతితో వచ్చిన వారంతా హోటల్ నుంచి బయటకు వెళ్లారు. అదే సమయంలో శృాఎతి గదిలో ఒంటరిగా ఉంది. ఇక బయటకు వెళ్లిన వారు సోమవారం తెల్లవారు జాము 3 గంటలకు హోటల్కు తిరిగి వచ్చారు. ఎంతకీ శృాఎతి ఎంతకీ డోర్ తీయకపోవడంతో హోటల్ సిబ్బందికి చెప్పడంతో వారు మాస్టర్ కీతో తలుపు తీశారని.. అప్పుడు లోపల ఫ్యానుకు ఉరివేసుకుని కనిపించిదని యువతి ఫ్రెండ్స్ తెలిపారు.సమాచారం తెలుసుకున్న యువతి పేరెంట్స్ హోటల్కు చేరుకున్నారు. ఇది కచ్చితంగా హత్యేనంటూ ఆందోళన చేశారు. బీర్ బాటిల్స్, రక్తపు మరకలు ఉన్నాయని, తమ కూతురును చంపేశారంటూ వాపోయారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు అన్ని మార్గాల్లో విచారణ చేపట్టి శృాఎతిది ఆత్మహత్యేనని తేల్చారు. ప్రస్తుతం తదుపరి విచారణ కొనసాగుతోంది.

## సమానత్వం, శాంతి స్థాపనే లక్ష్యంగా సాగిన మహ్మద్ ప్రవక్త బోధనలతో స్ఫూర్తి

### ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మహ్మద్ ప్రవక్త జన్మదినం రోజున జరుపుకునే మిలాద్ ఉన్ నబి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ లోని పీజేఆర్ నగర్ కాలనీ లో ఉన్న దర్గా ప్రాంగణంలో షౌకత్ అలీ మున్నా, ముజీబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ , ముస్లిం సోదరులతో కలిసి ముఖ్యఅతిథిగా పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రత్యేక ప్రార్థనలు చేసి, అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ మిలాద్-ఉన్- నబీ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని అన్నారు. ప్రేమ, సోదరభావం, ధర్మ చింతన ప్రతి మానవుడి లో ఉండాలని సూచించిన మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. సర్వమానవ సమానత్వం, శాంతి స్థాపనే లక్ష్యంగా సాగిన మహ్మద్ ప్రవక్త బోధనలతో స్ఫూర్తి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, కాశినాథ్ యాదవ్, మరేళ్ల శ్రీనివాస్, మూర్తుజా, కైసర్, మల్లేష్, షాహీద్ అలీ, షకీల్ మున్నా, ఖాజా మియా, ఇంతియాజ్, మౌలానా, బషీర్, అస్లాం, అహ్మద్, సుల్తాన్, ఇక్బాల్, సలీమ్, అలీ, హలీమ్, అంజాద్, షకీల్, పోశెట్టిగౌడ్, మహేష్, విలన్ శివ, షేక్ బీబీ, పుట్టం దేవి, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల మంజూరికై జోనల్ కమిషనర్‌కు అర్జీ

### కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ 133, మచ్చబోల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ , జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహన్ ను కలిసి పలు కాలనీ లలో అభివృాఎద్ధి పనులకై విజ్ఞాపన పత్రాన్ని అందించారు. గురువారం కూకట్పల్లి లోని ఆయన కార్యాలయం లో కలసి డివిజన్ లో పలు కాలనీ లలో సి. సి. రోడ్లు, ఎక్కడైతే మురుగునిటీ పారుదల పైప్ లైన్లు, మంచినీటి సరఫరా పైప్ లైన్లను పాతవి తొలగించి కొత్త పైప్ లైన్ లు, కొత్త పనులకు మంజూరి ఇప్పించగలరని విజ్ఞాపన పత్రం పేర్కొన్నారు.. ఈ సందర్భంగా కార్పొరేటర్ జితేంద్ర నాథ్ మాట్లాడుతూ ఆల్వాల్ సర్కిల్ మచ్చబోల్లారం డివిజన్ లో ఇంకా కొన్ని కాలనీ లలో సి. సి. రోడ్లు, మురుగునిరు, మంచినీటి పైప్ లైన్ పనులు నూతనంగా ఏర్పాటు చేయవలసి ఉన్నవని, కొన్ని ప్రాంతాల్లో పాత పైప్ లైన్లను తొలగించి కొత్త పైప్ లైన్లను ఏర్పాటు చేయవలసి ఉన్నందున జోనల్ కమిషనరకు విన్నవించడం జరిగిందనారు. జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని, సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలను చెప్పడతామని హామీ ఇచ్చారాన్నారు.

## మిలాద్ ఉన్ నబీ ఊరేగింపులో నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకుని గురువారం నిర్వహించిన భారీ ఊరేగింపులో నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్,అదనపు సి.పి. విక్రమ్ సింగ్ మాన్,ట్రాఫిక్ అదనపు సి.పి. పి. విశ్వ ప్రసాద్,సౌత్ జోన్ డి.సి.పి. స్నేహా మెహ్రా,అదనపు డి.సి.పి. ఏ.సి.పి.,ఇన్‌స్పెక్టర్లు,ఎస్.ఐ.లు,పోలీసులు, అదనపు పోలీసు బలగాలు, టాస్కఫోర్స్,ఇంటెలిజెన్స్,స్పెషల్ బ్రాంచ్ పోలీసులు పెద్ద ఏత్తున పాల్గొని పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ భారీ ఊరేగింపు గుల్జార్‌హౌస్, ఫత్తర్‌గట్టీ,మదీనా చౌరస్తా,చెత్తబజార్ మీదుగా పురానీహవేలి, మీరాలంమండి రోడ్డు, కోట్లా అలీజామీదుగా మొఘల్‌పురావద్ద ఊరేగింపు ముగిసింది. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర సి.వి. ఆనంద్,ముస్లీంలందరి మిలాద్ ఉన్ నబీ పండుగ శుభకాంక్షలు తెలియజేశారు.

## మిలాద్ ఉన్ నబి సందర్భంగా స్టార్ కలకత్తా డెకరేటర్స్‌ను సందర్శించిన డాక్టర్ కోట నీలిమ



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సనత్నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి డాక్టర్ కోట నీలిమ స్టార్ కలకత్తా డెకరేటర్స్ ఆదయ్య నగర్ సికింద్రాబాద్ ప్రాప్: సయ్యద్ సాబర్ జానీ, సయ్యద్ గౌస్ పాషా ఫర్ జాష్న్-ఇ మిలాద్ ఉన్ నబీకి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె ముస్లిం సమాజ సోదర సోదరీమణులందరినీ పలకరిస్తూ సమాజం అభివృాఎద్ధికి పాటుపడతానని హామీ ఇచ్చారు.

### అట్టడుగు వర్గాల విద్యార్థులు

## చదువుకు దూరం కావొద్దు

### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాజీ ఐపీఎస్




సోమాజిగూడ/మేజర్ న్యూస్: సామాజిక సేవకులు స్వచ్ఛంద సంస్థలు రాబోయే తరానికి ఉచిత లేని ఇవ్వకుండా మొదటి ప్రాధాన్యత సమాజ సేవలో భాగంగా చదువుకు కేటాయిస్తే అట్టడుగు వర్గాల ఆడ పిల్లలు సమాజంలో సాధారణ జీవితాన్ని కొనసాగిస్తారని మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం బంజర హిల్స్లోని రాడిసన్ బ్లూ హోటల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో సంతూర్ స్కాలర్షిప్ ఆ సంస్థ ప్రతినిధులు నీరజ్ కత్రి,ప్రసన్న రాయిలతో కలసి తొమ్మిదవ ఎడిషన్ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..సాధారణ కూలీ రైతు కుటుంబానికి చెందిన తాను తమ తల్లిదంద్రుల కష్టార్జితంతో చదువుకొని ఇండియన్ పోలీస్ సర్వీస్ సెలెక్ట్ అయ్యానని అన్నారు. తన విధులు నిర్వహిస్తున్న సమయంలో నేరస్తుల నేరాలను అరికడుతూనే విద్యకు మొదటి ప్రాధాన్యతనిస్తూ స్వైరోస్ నెలకొల్పి ఎందరో విద్యార్థులకు అవకాశం కల్పించాలని తెలిపారు.విప్రో కన్స్యూమర్ కేర్,విప్రోకేర్స్ సి ఎస్ ఆర్ క్రింద అందించే సేవల్లో మొదటి ప్రాధాన్యత విద్యకిస్తూ సౌత్ ఇండియా లోని రాష్ట్రాలైన కర్ణాటక,తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ లలో 2016 వ సంవత్సరంలో ప్రారంభించి ఒక్కో విద్యార్థికి సుమారు 25 వేలు చదువుకునేందుకు స్కాలర్షిప్స్ అందించి ఆర్థిక స్తోమత లేక విద్య అభ్యాసానికి దూరమైన విద్యార్థినుల విద్యకు బాటలు వేశారనీ నిజంగా గొప్ప విషయమని అభినందించారు.



ఆల్వాల్ : మీలాద్ ఉన్నభి వేడుకల్లో విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి. బొల్లార్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీలాద్ ఉన్నభి వేడుకల్లో గురు వారం 134, ఆల్వాల్ డివిజన్ కార్పొరేటర్ విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని, వారికి శుభాకాంక్షలు తెలిపారు.

### పోర్చుగల్‌లో జరిగిన ప్రపంచ కాన్‌శాట్, రాకెట్ ఛాంపియన్‌షిప్‌లో

# ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన అనురాగ్ విశ్వవిద్యాలయం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: పోర్చుగల్‌లో జరిగిన వరల్డ్ కాన్‌శాట్, రాకెట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో హైదరాబాద్‌కు చెందిన అనురాగ్ యూనివర్సిటీకి చెందిన జిగ్యాసా జట్టు విజేతగా నిలిచింది. నలుగురు సభ్యుల బృందం, జి. మణిరామ్ (సిఎస్ఇ, 3వ సంవత్సరం), వై. బాల ప్రణీత్ సాగర్ (ఇసిఇ, 3వ సంవత్సరం), టి.ఆర్. దివ్యకాంత్ (ఈసీఈ, 3వ సంవత్సరం), రుజుల్ రుమాలే (ఈసీఈ, 2వ సంవత్సరం), పోర్చుగల్, రొమేనియా, సెర్బియా తదితర దేశాలకు చెందిన ఆరు జట్లతో పోటీపడి ప్రథమ స్థానంలో నిలిచి ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచారు. వరల్డ్ రాకెట్ ఛాంపియన్‌షిప్ అనేది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎలైట్ (ఉన్నత) పోటీదారులకు సంబంధించిన అంతర్జాతీయ పోటీ. ఈ ఛాంపియన్‌షిప్ గెలవడం ఈ రంగంలో అత్యున్నత విజయంగా పరిగణించబడుతుంది. మేము రెండు ప్రతిష్ఠాత్మక అవార్డులను గెలుచుకున్నామని తెలియజేయడానికి మేము సంతోషిస్తున్నాము. అవి ప్రపంచ ఛాంపియన్స్ బెస్ట్ కమ్యూనికేషన్, అని విద్యార్థులు విమానాశ్రయానికి చేరుకున్నప్పుడు ప్రకటించారు. మా దాని వినూత్న నిర్మాణ రూపకల్పన, సమర్థవంతమైన కమ్యూనికేషన్ సిస్టమ్ల్లు, అధునాతన బ్యాటరీ నిర్వహణ, సమగ్ర డేటా సేకరణ, విజయవంతమైన మనుగడ, పునరుద్ధరణ విధానాలకు గుర్తింపు పొందింది. అదనంగా, టీమ్ ఇన్‌స్టాగ్రామ్‌లో విపరీతమైన ప్రజాదరణ పొందింది, వారి పోస్ట్‌కు అత్యధిక వీక్షకులు సందర్శించారని వారు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు. వరల్డ్ రాకెట్ ఛాంపియన్‌షిప్ అనేది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎలైట్ (ఉన్నత) పోటీదారులకు సంబంధించిన అంతర్జాతీయ పోటీ. ఈ ఛాంపియన్షిప్ గెలవడం ఈ రంగంలో అత్యున్నత విజయంగా పరిగణించబడుతుంది. మేము రెండు ప్రతిష్టాత్మక అవార్డులను గెలుచుకున్నామని తెలియజేయడానికి మేము సంతోషిస్తున్నాము. అవి ప్రపంచ ఛాంపియన్స్ మరియు బెస్ట్ కమ్యూనికేషన్, అని విద్యార్థులు విమానాశ్రయానికి చేరుకున్నప్పుడు ప్రకటించారు. మా దాని వినూత్న నిర్మాణ రూపకల్పన, సమర్థవంతమైన కమ్యూనికేషన్ సిస్టమ్‌లు, అధునాతన బ్యాటరీ నిర్వహణ, సమగ్ర డేటా సేకరణ, విజయవంతమైన మనుగడ, పునరుద్ధరణ విధానాలకు గుర్తింపు పొందింది. అదనంగా, టీమ్ ఇన్స్టాగ్రామ్లో విపరీతమైన ప్రజాదరణ పొందింది, వారి పోస్ట్‌కు అత్యధిక వీక్షకులు సందర్శించారని వారు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు. అనేది నిజమైన ఉపగ్రహానికి అవసరమైన అన్ని లక్షణాలతో కూడిన సూక్ష్మ ఉపగ్రహం. ఇది శీతల పానీయం 'క్యాన్' ఆకారంలో ఉంటుంది. వాస్తవ ఉపగ్రహం యొక్క స్కేల్–డౌన్ వెర్షన్ అయినప్పటికీ, ఇది విజయవంతమైన ప్రయోగానికి సంబంధించిన అన్ని కీలక భాగాలను కలిగి ఉంటుంది. ఆన్‌బోర్డ్ కంప్యూటర్, పవర్ సప్లై, సెన్సార్లు, కమ్యూనికేషన్ ప్రోటోకాల్‌తో సహా ప్రతిదీ కాంపాక్ట్ సాఫ్ట్ డ్రింక్ క్యాన్–ఆకారపు ఉపగ్రహ నమూనాలో విలీనం చేయబడింది. ఫైనల్స్‌కు పోర్చుగల్, సెర్బియా జట్లు ఎంపిక చేయబడ్డాయి. క్యాన్‌శాట్లు సెకండరీ మిషన్ (వాటర్ టెస్టింగ్)లో విఫలమైన ఇతర బృందాల మాదిరిగా కాకుండా జిగ్యాసా బృందం రెండు ప్రయోగ పరీక్షలను పూర్తి చేయడం ద్వారా పట్టుసాధించింది. జ్యూరీ జట్టు పనితీరుకు బాగా ఆకట్టుకుంది. విమాన పరీక్షల సమయంలో రెండు మిషన్లను సాధించిన వారి వినూత్నమైన, తేలికైన గురించి అంతర్దృష్టులను పంచుకోవడానికి వారిని స్థానిక ప్రభుత్వ కళాశాలకు ఆహ్వానించింది. ప్రపంచం నలుమూలల నుండి పది జట్లు ఫైనల్స్‌కు షార్ట్‌లిస్ట్ చేయబడినప్పటికీ, వీసా సంబంధిత సమస్యల కారణంగా కేవలం ఆరు జట్లు మాత్రమే పాల్గొనగలిగాయి. అనురాగ్ విద్యార్థులు ప్రొఫెసర్. ఎం. నారాయణ (ఇసిఇ), డాక్టర్ పి. విశ్వనాథ్ (ఎంఇసిహెచ్) మార్గదర్శకత్వంలో క్యాన్‌శ్యాట్‌ను అభివృద్ధి చేశారు. పోర్చుగల్‌లోని అవీరోలో జరిగిన ప్రపంచ క్యాన్‌శాట్/రాకెట్ ట్రీ ఛాంపియన్‌షిప్ అత్యంత ప్రతిష్టాత్మకమైన పోటీ. కన్సార్టియం సహకారంతో ఛాంపియన్‌షిప్‌ను నిర్వహించింది. ఇతర పోటీదారుల మాదిరిగా కాకుండా మా చాలా వరకు సర్క్యూట్ల నుండి పారాచూట్ వరకు చేతితో తయారు చేయబడింది. సాంకేతిక సమీక్షలో మా న్యాయమూర్తులు ఇచ్చిన సూచనల ప్రకారం మేము త్వరగా మెరుగుపరచగలిగాము. మా నిర్మాణం చాలా ప్రత్యేకమైనది, దాని బరువును నీటిపై వ్యాప్తి చేయడంలో సహాయపడటానికి ఫ్లాప్ లాంటి డిజైన్‌ను కలిగి ఉంది. దాని ప్రయాణం తర్వాత నీటిపై దిగవలసి ఉంటుంది. మేము లెక్కలు చేసాము. చేతితో యాంటెన్నాలను తయారు చేసాము. మేము ఆ రోజునే (గ్రాఫికల్ యూజర్ ఇంటర్‌ఫేస్) యొక్క 3వ పునరావృతం చేసాము, నలుగురు బృంద సభ్యులను భాగస్వామ్యం చేసామని వారు తెలిపారు. ఫైనల్స్కు పోర్చుగల్, సెర్బియా, రొమేనియాతో సహా వివిధ దేశాల నుండి పది జట్లు ఎంపిక చేయబడ్డాయి. క్యాన్‌శాట్లు సెకండరీ మిషన్ (వాటర్ టెస్టింగ్)లో విఫలమైన ఇతర బృందాల మాదిరిగా కాకుండా జిగ్యాసా బృందం రెండు ప్రయోగ పరీక్షలను పూర్తి చేయడం ద్వారా పట్టుసాధించింది. జ్యూరీ జట్టు పనితీరుకు బాగా ఆకట్టుకుంది. విమాన పరీక్షల సమయంలో రెండు మిషన్లను సాధించిన వారి వినూత్నమైన, తేలికైన గురించి అంతర్దృష్టులను పంచుకోవడానికి వారిని స్థానిక ప్రభుత్వ కళాశాలకు ఆహ్వానించింది. ప్రపంచం నలుమూలల నుండి పది జట్లు ఫైనల్స్‌కు షార్ట్‌లిస్ట్ చేయబడినప్పటికీ, వీసా సంబంధిత సమస్యల కారణంగా కేవలం ఆరు జట్లు మాత్రమే పాల్గొనగలిగాయి. అనురాగ్ విద్యార్థులు ప్రొఫెసర్. ఎం. నారాయణ (ఇసిఇ), డాక్టర్ పి. విశ్వనాథ్ (ఎంఇసిహెచ్) మార్గదర్శకత్వంలో క్యాన్‌శాట్‌ను అభివృద్ధి చేశారు. పోర్చుగల్‌లోని అవీరోలో జరిగిన ప్రపంచ క్యాన్‌శాట్/రాకెట్ ట్రీ ఛాంపియన్‌షిప్ అత్యంత ప్రతిష్టాత్మకమైన పోటీ. కన్సార్టియం సహకారంతో ఛాంపియన్‌షిప్‌ను నిర్వహించింది. ఇతర పోటీదారుల మాదిరిగా కాకుండా మా చాలా వరకు సర్క్యూట్ల నుండి పారాచూట్ వరకు చేతితో తయారు చేయబడింది. సాంకేతిక సమీక్షలో మా న్యాయమూర్తులు ఇచ్చిన సూచనల ప్రకారం మేము త్వరగా మెరుగుపరచగలిగాము. మా నిర్మాణం చాలా ప్రత్యేకమైనది, దాని బరువును నీటిపై వ్యాప్తి చేయడంలో సహాయపడటానికి ఫ్లాప్ లాంటి డిజైన్ను కలిగి ఉంది. దాని ప్రయాణం తర్వాత నీటిపై దిగవలసి ఉంటుంది. మేము లెక్కలు చేసాము. చేతితో యాంటెన్నాలను తయారు చేసాము. మేము ఆ రోజునే (గ్రాఫికల్ యూజర్ ఇంటర్ఫేస్) యొక్క 3వ పునరావృతం చేసాము, నలుగురు బృాంద సభ్యులను భాగస్వామ్యం చేసాము అని వారు తెలిపారు. మేమంతా మొదటిసారి విమానయానం చేశాం. ఛాంపియన్‌షిప్‌కు మూడు రోజుల ముందు మాకు వీసాలు వచ్చాయి. మరుసటి రోజు మేము ప్రయాణించాము. అదృష్టవశాత్తూ, చాంపియన్‌షిప్‌కు రెండు రోజుల ముందు మేము వేదిక వద్ద ఉన్నాము, అది మా ఉపగ్రహాన్ని పరీక్షించడానికి మాకు కొంత సమయం దొరికింది. పోటీకి ముందు మేం రెండు నిద్రలేని రాత్రులు గడిపాం. మేము ఛాంపియన్‌షిప్‌ను గెలుస్తామని మాకు తెలుసు, కానీ మేము భయపడ్డాము. వారు గురువారం మధ్యాహ్నం నగరానికి వచ్చినప్పుడు అనురాగ్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన సన్మానానికి ప్రతిస్పందిస్తూ పై విషయాలు పంచుకున్నారు. క్యాంపస్‌లోని 400 మందికి పైగా విద్యార్థుల సమక్షంలో వారికి పెద్ద ఊరేగింపు, బ్యాండ్‌బాజా వారికి వారి తల్లిదండ్రులకు సన్మానం చేసి క్యాంపస్‌కు స్వాగతం పలికారు.

# భక్తజన సందోహం మధ్య నిమజ్జన వేడుకలు



కొంపల్లి మేజర్ న్యూస్ : తొమ్మిది రోజుల పాటు విశేష పూజలు అందుకున్న గణనాథుడు బుధవారం గంగమ్మ ఒడికి చేరాడు. భక్తజన సందోహం మధ్య నిమజ్జన వేడుకలు కొనసాగాయి. ఘనంగా పూజలు నిర్వహించి పూలతో అలంకరించిన రథంపై గణనాథుడిని ప్రతిష్ఠించారు. మహిళలు మంగళహారతులు పట్టి వీడ్కోలు పలకగా.. మేళతాళాలు, యువకుల నృాఎత్యాల నడుమ శోభాయాత్ర నిర్వహించారు. నిమజ్జనానికి ముందు గణేశ్ లడ్డు వేలం ఆనవాయితీగా భావిస్తారు భక్తులు. అయితే ఈ లడ్డులు ఇప్పుడు లక్షలు పలుకుతున్నాయి. కత్బులపూర్ 130 డివిజన్, ఐడిఏ జీడిమెట్ల, అవురూప కాలనీలో భగత్ సింగ్ యూత్ ఏర్పాటు చేసినటువంటి 20 పీట్ల భారీ గణపతి ఊరేగింపు చేసేముందు లడ్డు పాట వేలం నిర్వహించటం జరిగింది. ఈ వేలం పాటలో ఆర్.సి. రెడ్డి రామిరెడ్డినగర్ వాసి రూ. 1,91,000 లకు లడ్డును కైవసం చేసుకున్నారు. అనంతరం అవురూప కాలనీ నుండి భారీ ఊరేగింపుగా షాపూర్, చింతల్ బాలానగర్ మీదగా ట్యాంక్ బండ్ లో నిమజ్జనం చేయుటకు భారీ ఊరేగింపగా బయలు దేరారు. ఈ ఊరేగింపులో భగత్ షింగ్ యూత్, కాలనీ వాసులు భారీగా ఆటపాటలతో డీజేతో ఊరేగింపుగా బయలుదేరారు.

### ఇంధన సామర్థ్య భవిష్యత్తు కోసం ఉయ్ వర్క్ ఇండియా, సస్టెయినబిలిటీ సదస్సు 2024

# wework

హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రస్తుతం ప్రపంచం మొత్తం సస్టెయినబులిటీ చుట్టూ తిరుగుతోంది. మరింత పచ్చటి భవిష్యత్తు కోసం చర్యలు తీసుకోవడం చాలా ప్రధానం అయిన ప్రస్తుత తరుణంలో.. ఉయ్ వర్క్ ఇండియా సంస్థ తన సస్టెయినబులిటీ సదస్సు రెండో ఎడిషన్ నిర్వహిస్తోంది. హైదరాబాద్లో 2024 సెప్టెంబర్ 25న ఉయ్ వర్క్ క్రిషె ఎమరాల్డ్లో ఈ సదస్సు జరుగుతుంది. సుస్థిరత ఉద్యమాన్ని ప్రేరేపించడానికి రూపొందించిన డైనమిక్ సమావేశం ఇది. ఇంధన సామర్థ్యం ప్రాధాన్యం, ఆ దిశగా ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించే లక్ష్యంతో నిపుణుల నేతృాఎత్వంలో లోతైన చర్చలపై ఈ శిఖరాగ్ర సమావేశం దృాఎష్టి పెడుతుంది. ఇంకా, ఐఐటీ హైదరాబాద్, గ్రీన్కో స్కూలుతో లెర్నింగ్ సెషన్, క్లైమేట్ పార్టీతో క్లైమేట్ క్విజ్ షోడౌన్ లాంటి ఇంటరాక్టివ్ వర్క్ షాప్లు కూడా ఇందులో ఉంటాయి. సస్టెయినబులిటీకి మీ నిబద్ధతతో సరిగ్గా సరిపోయే పర్యావరణ అనుకూల ఉత్పత్తులు, పరిష్కారాలను ఈ సదస్సులో మీరు కనుక్కోగలరు. మృాఎదు, హోలీవేస్ట్, వైల్డ్ బెరీ ఆర్గానిక్స్, సుకల్ప లాంటి అనేక సస్టెయినబుల్ బ్రాండ్ల నుంచి వైవిధ్యమైన అనేక స్టాల్స్ కూడా ఈ సదస్సులో ఉంటాయి. మీరు పచ్చటి భవిష్యత్తు కోసం కలలు గంటున్న ఒక వ్యక్తి అయినా, సమాజంలో సానుకూల మార్పు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్న ఒక వ్యాపార సంస్థ అయినా క్యాలెండర్లో నేడు గుర్తుపెట్టుకుని, ఉయ్ వర్క్ ఇండియా సస్టెయినబులిటీ సదస్సులో మీరూ ఓ భాగం కండి!

# వినాయకుడికి మనసారా వీడ్కోలు



కొంపల్లి మేజర్ న్యూస్ : తొమ్మిది రోజుల పాటు ఆధ్యాత్మిక సందడి చేసిన మహాగణపతి నవరాత్రుల పర్వం బుధవారం నిమజ్జనంతో ముగిసింది. సూరారం మార్కెట్ లో మార్కెట్ అసోసియేషన్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన వినాయక నిమజ్జనం సందర్భంగా చేపట్టిన శోభయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా వేలం పాటలో లడ్డు ప్రసాదంను 1,31,000 వేలకు పండరి పూజ స్టోర్ కైవసం చేసుకోగా... చిన్న లడ్డు ప్రసాదంను పులిమామిడి పవన్ 75 వేలకు కైవసం చేసుకున్నారు. వినాయక శోభ యాత్రలో సూరారం మార్కెట్ అసోసియేషన్ కమిటీ పెద్దలు, యువకులు, మహిళలు ఉత్సాహంగా నృాఎత్యాలు చేస్తు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఓం శాంతి పండిత్, ప్రేమ్ చందర్, ప్రభాకర్ గుప్త, అర్జున్ బాటి, ఆకాష్ బాటి, అక్షయ్ బాటి, మహేష్, మున్నా లాల్ భాటి, నాగరాజు గుప్త, శ్రావణ్, మనోజ్, రంజిత్ స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తగ్గేదేలే అంటూ గణేష్ లడ్డూ వేలం పాటలో భక్తుల మధ్య గట్టిపోటీ



భక్తుల పాలిట కొంగు బంగారంగా నిలిచే లడ్డూ ప్రసాదం సరికొత్త రికార్డులు నమోదు చేశాయి. కేజీల బరువుండే గణేష్ లడ్డూను దక్కించుకుంటే టన్నుల కొద్దీ అదృాఎష్టం తమ తలుపు తడుతుందన్న భక్తుల నమ్మకమే దీనికి కారణం. దీంతో తగ్గేదే లే అంటూ గణేష్ లడ్డూ వేలం పాటలో భక్తుల మధ్య గట్టిపోటీ నెలకొంది. గురువారం ఎన్నారై కాలనీ చత్రపతి శివాజీ పార్క్ నందు వినాయక చవితి తృాఎతీయ సంవత్సరం సందర్భంగా లడ్డు వేలం పాటను నిర్వహించారు. ఈ వేలం పాటలో డా. కొల్లి శ్రీనివాస్, వరుణ శ్రీనివాస్ రూ. 3,58,000 గణపతి లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు ఈ కార్యక్రమంలో ఎన్నరి కాలనీ అసోసియేషన్ మెంబర్స్ వీర్రాజు వరుణ్ సందీప్ బాపురెడ్డి నవీన్ శివ అరుణ్ రావు రమేష్ రవి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు సేవ చేస్తే సీనియారిటీ వస్తుంది.. కండువాలు మారిస్తే రాదు

### మచ్చలేని నాయకుడు ఎమ్మెల్యే వివేకానంద : పాక్స్ డైరెక్టర్, పరిశే శ్రీనివాస్ యాదవ్

### కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలకు బిఆర్ఎస్ నాయకుల నిరసన



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజలకు సేవ చేస్తే సీనియారిటీ వస్తుంది కానీ కండువాలు మారిస్తే రాదని, ప్రజల చేత తిరస్కరించబడి స్వలాభం కోసం అధికార పార్టీలో చేరి, మచ్చలేని నాయకుడు ఎమ్మెల్యే వివేకానందను విమర్శించడం మీకు తగదని పాక్స్ డైరెక్టర్, పరిశే శ్రీనివాస్ యాదవ్ హితవు పలికారు. ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద్ పై , మహిళా కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డిపై కొందరు కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచితవ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం సాయంత్రం చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పలు డివిజన్లకు చెందిన బిఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాల్లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుత డైవర్షన్ పాలిటిక్స్ కుత్బుల్లాపూర్ లో నడువయ్... అభివృాఎద్ధి అంటే ఇంట్లో ఉంటె తెలవదు. గల్లీ, గల్లీలో తిరుగుతే తెలుస్తుంది. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూలుస్తూ హైడ్రామా చేస్తామంటే ఊరుకునే నాయకుడు కాదు ఎమ్మెల్యే అని అన్నారు. జీహెచ్ఎంసి ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిచిన మహిళా కార్పొరేటర్ ను కించపర్చడమే కాంగ్రెస్ పార్టీ విధానమా..? వికలాంగులను అగౌరవ పరుస్తూ మాట్లాడే వాళ్ళు తస్మాత్ జాగ్రత్త....! ఇంకోసారి ఇలా అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కెసిఆర్, కేటిఆర్, ఎమ్మెల్యే వివేకన్న కడుపులో పెట్టుకొని చూసుకుర్రు కదా, ఇంత అడ్డగోలుగా మాట్లాడడానికి నీకు నోరెలా వచ్చిందన్నారు. సీనియర్లు అని చెప్పుకునే మీరు పదవుల్లో ఉండగా ఏమి అభివృాఎద్ధి చేసిర్రో ప్రజలందరికీ తెలుసు. అభివృాఎద్ధిని విస్మరిస్తే ప్రతిపక్ష పార్టీ శాసనసభ్యుడిగా మా నాయకుడు ప్రశ్నిస్తూనే ఉంటారని అన్నారు. ప్రజలకు పైసల్ ఇస్తే గెలిపించరు, ప్రజల మనస్సులో ఉంటే గెలిపిస్తారు. 5 వేలకు 10 వేలకు ఇళ్ల వద్ద వసూలు చేసే వ్యక్తి జయరాం, నీవా మా నాయకుడిపై ఆరోపణలు చేసేది. మీ వసూళ్ల చిట్టాను సమయం వచ్చినవుడు ప్రజల ముందు ఉంచుతాంమని అన్నారు. ఆరు గ్యారంటీలను డైవర్ట్ చేయడానికే ఈ పాలిటిక్స్ చేస్తున్నారని, ఎమ్మెల్యే వివేకానంద్ వ్యక్తిత్వం గురించి ఒక అమ్మను అడుగు, ఒక అక్కను అడుగు. వచ్చి రాని మాటలు మాట్లాడొద్దు. ఆర్రెడీ అయన మూడు సార్లు ఓడిపోయిండు. మీ మాటలతో ఇంకా అధఃపాతాళానికి తోక్కొద్దు. వయసుకు తగ్గ మాటలు మాట్లాడాలన్నారు. గత చరిత్ర గుర్తు చేసుకోండి. ఆ తర్వాత మాట్లాడాలని, ఆరు గ్యారంటీలలో తులం బంగారం ఎక్కడ? రైతు బంధు, రుణ మాఫీ, ఫి రేయంబెర్సెమేట్ ఏమైందని ప్రశ్నించారు. అభివృాఎద్ధిలో పోటీపడండి.. వ్యక్తిగత విమర్శల్లో కాదు అని అన్నారు. పిలిస్తే కనీసం 10 మంది కార్యకర్తలు రాని వారిని మీ వద్ద చేర్చుకున్నారు. పూటకో పార్టీ, గంటకో కండువా మార్చే నాయకులు మీరు. చోటా, మోటా నాయకులు 15 సంవత్సరాలు ఏ పొక్కులు పడుకుర్రు. అసెంబ్లీలో మీ నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి మహిళలను కించపరిచినట్టు నువ్వు ఈడ మహిళా కార్పొరేటర్ పట్ల మాట్లాడుతున్నావు. నువ్వు మీ నాయుడునే ఫాలో అవుతున్నావా...? మహిళలను కించ పరచడమేనా మీరు చేసేది. ఒక్కసారి గాజులరామారం డివిజన్ కి వచ్చి చూడు నాడు నీటి ఎద్దడితో ఉన్న కాలనీల్లో నేడు ఉన్న మంజీరా నీటి సరఫరా. ఇది మా నాయకుడు ఎమ్మెల్యే వివేకానంద్ చేసిన అభివృాఎద్ధి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 130 డివిజన్ మహిళా నాయకురాలు పద్మ, గుబ్బల లక్ష్మి నారాయణ, 130 డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, ఉద్యమ కారుడు కిశోర్ చారి, 131 డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తి రెడ్డి, వేణు యాదవ్, 126 డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, 126 డివిజన్ యూత్ లీడర్ నాని, 128 డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుధాకర్, ఎర్వ సాయి (బంటి), ప్రభాకర్ గుప్త, మహిళా నాయకురాలు అరుణ రెడ్డి, కుంట సిద్దిరాములు, 129 మహిళా అధ్యక్షురాలు హేమలత, సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డప్పు కొట్టకుంటే సామజిక బహిష్కరణ చేస్తరా?!

### పేత్తందార్లపై ఎస్సి,ఎస్టి, యాక్ట్ (1989) క్రింద కేసు పెట్టి వెంటనే అరెస్ట్ చేయాలి : సి. ఎల్ యాదగిరి.

ఆల్వాల్, మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా, మనోహరా బాద్ మండలం,గౌతోజీ గ్రామాం లో ఉన్నత చదువులు చదివిన ఇద్దరు యువకులు,చంద్రం, అర్జున్ లు తమ కులవృాఎతి అయిన డప్పు కొట్టడాన్ని ఆవు తామన్నందుకు అ గ్రామ పెత్త దారులు వారిని సామాజిక బహిష్కరణ చేయడమానేది దు ర్మార్గమైన చర్య అని,గద్దర్ అభి మానుల సంఘం, అధ్యక్షులు, సి.యల్.యాదగిరి, అన్నారు. డప్పులు కొట్టబోమ న్నందుకు ఈ నెల14న దళితులను సామజిక బహిష్కరణ చేసిన పెత్తదారు లపై క్రిమినల్, ఎస్సి,ఎస్టి,యాక్ట్ క్రింద కేసులు పెట్టి, వెంటనే అరె స్టు చేసి కఠినంగా శిక్షించాలని అణగారిన ప్రజల హక్కుల పో రాట కమిటీ,ఉపాధ్యక్షులు, కే. డి.రమేశ్,జజ్జనక కళామండలి, కో-కన్వీనర్ బంటు వెంకటేష్, డోలాక్ విజయ్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, అధ్యక్షులు,ఏ.అవిలయ్య, డిమాండ్ చేశారు. .మేము భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం తాము హైద రాబాద్ లో చిన్న ఉద్యోగాలు చేస్తున్నాం, కులావృాఎతి మానే స్తాం అన్నందుకు పంచాయతీ పెట్టి సామాజిక కుల బహిష్కర ణ చేయడం దారుణమని ఈ విషయాన్ని మానవతా వాదు లందరు ఖండించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ విషయం పై మానవ హక్కుల కమిషన్, జాతీయ ఎస్సి, ఎస్టి, కమిషన్, హైకోర్టు, సుమోటగా స్వీకరించాలని కోరుతున్నాం.- దళితులపై గ్రామ పెత్తదార్ల దౌర్జన్యం సహించబోమన్నారు.

## హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ లో బోర్డు స్క్వేర్ పోర్ట్ షిప్యార్డ్ ప్రైవేట్ లిమిటెడ్ విలీనానికి సూత్రప్రాయ ఆమోదం

HMPL

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఇంజినీరింగ్, ప్రొక్యూర్మెంట్ మరియు కన్స్ట్రక్షన్ కాంట్రాక్టు సేవలలో అగ్రగామిగా ఉన్న హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్, 'స్క్వేర్ పోర్ట్ షిప్యార్డ్ ప్రైవేట్ లిమిటెడ్'ని కంపెనీతో విలీనం చేయడానికి దాని బోర్డు ఇన్-ప్రిన్సిపల్ ఆమోదం ఇచ్చినట్లు ప్రకటించింది, అనగా హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్, రెండు వ్యాపారాల బలాలు మరియు సమ్మేళనాలను మిళితం చేయడం మరియు వాటాదారులందరి మంచి ప్రయోజనాల కోసం, వాటాదారులు, రుణదాతలు, స్టాక్ ఎక్స్ఛేంజ్, ఎన్.సి.ఎల్.టి, సెబి మరియు అన్ని ఇతర చట్టబద్ధమైన/ వర్తించే అధికారుల ఆమోదానికి లోబడి ఉంటుందనీ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఇటీవల, కంపెనీ కిమీ నుండి భుజాలతో 2 లేన్లకు విస్తరించడం కోసం ములవాద్ వద్ద వినియోగదారు రుసుము వసూలు చేసే ఏజెన్సీగా వ్యవహరించినందుకు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా నుండి వర్క్ ఆర్డర్ను పొందినట్లు ప్రకటించింది. కర్ణాటక రాష్ట్రంలోని 218 బీజాపూర్ హుబ్లీ విభాగంలో 4.40 నుండి 56.00 వరకు. అవార్డు పొందిన ప్రాజెక్ట్ విలువ రూ.2.59 కోట్లు. బి.జి నుండి అందుకున్న హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్కు వర్క్ ఆర్డర్ లభించిందని కంపెనీ ఇంతకు ముందు నివేదించింది. షిర్కే కాన్స్. టెక్. ప్రై.లి. లిమిటెడ్. అవార్డు పొందిన ప్రాజెక్ట్ విలువ రూ. 30 కోట్లు. హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్. భారతదేశం యొక్క వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న మౌలిక సదుపాయాల ప్రకృాఎతి దృా ఎశ్యంలో ముందంజలో ఉంది, వ్యూహాత్మకంగా అధిక-నాణ్యత మరియు విశ్వసనీయమైన ఇంజనీరింగ్, ప్రొక్యూర్మెంట్ మరియు కన్స్ట్రక్షన్ కాంట్రాక్టు సేవలను అందించడానికి అంకితమైన వ్యాపారాన్ని అభివృాఎద్ధి చేయడంలో ముందుంది. దేశ నిర్మాణ ప్రక్రియలో పెరుగుతున్న డిమాండ్కు ప్రతిస్పందిస్తూ, హెచ్.ఎం.పి.ఎల్ పరిశ్రమలో కీలకమైన ఆటగాడిగా వేగంగా ఉద్భవించిందనీ తెలిపారు.

## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రగతి నగర్ కేజీఆర్ కన్వెన్షన్ హాల్ లో సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి మాతృాఎ మూర్తి కోలన్ కాంతమ్మ దశ దిన కర్మ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి విచ్చేసిన కోలన్ కాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు పాల్గొని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని శ్రద్ధాంజలి ఘటించారు.



### అసంపూర్ణంగా ఉన్న పైప్ లైన్ పనులను పూర్తి చేయాలని

### జలమండలి అధికారికి వినతిపత్రం పత్రం అందించిన కార్పొరేటర్

ఆల్వాల్ సర్కిల్ 134, ఆల్వాల్ డివిజన్ లో ని పలు కాలనిల్లో మంచినీటి సరఫరా పైప్ లైన్ పనులు అసంపూర్ణంగా ఉన్నాయని, అట్టి పనులను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జలమండలి అధికారికి కార్పొరేటర్ విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి వినతిపత్రం పత్రం అందజే శారు. ప్ర జలు ఇబ్బంది పడుతున్నారని త్వరిత గతిన పాత పైప్ లైన్ ల స్థానం లో కొత్త పైప్ లైన్ పనులకు మంజూరి ఇచ్చి సమస్యను పరిష్కరించాలని ఆమె జలమండలి అధికారికి విన్నవించారు. స్పందించిన అయన వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు అవసమైనా చర్యలు చేపట్టి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు.

# దళిత మహిళలపై భౌతిక దాడులు

### ★రాజకీయం చేస్తూ పబ్బం గడుపుతున్న మాజీ మంత్రి

బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 19): భారత రాష్ట్ర సమితి నేతలు దళిత మహిళపై చేసిన దాడినీ ఖండిస్తున్నా కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు బొయపల్లి రాఘువేందర్ రెడ్డి. మహేశ్వరం నియోజకవర్గం లోని రాజకీయాల కోసం మహిళా కార్డు వాడే నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తన రాజకీయ అవసరం కోసం మాత్రమే మహిళల పేరు మీద రాజకీయం చేస్తూ పబ్బం గడుపుతుందన్నారు. నిన్న భారత రాష్ట్ర సమితి నేతలు సరూర్నగర్ లో దళిత మహిళపై భౌతిక దాడులు చేస్తే ఏ మాత్రం పెదవి ఇప్పలేదన్నారు.బి ఆర్ ఎస్ నాయకులు దళిత మహిళపై చేసిన దాడిని ఖండించాల్సింది పోయి, బి ఆర్ ఎస్ నేతలు దళిత మహిళలపై చేసిన దాడి పై స్పందించకుండా పరోక్షంగా నేతలు మహిళలపై చేస్తున్న దాడులను ప్రోత్సహిస్తున్న స్థానిక ఎమ్మెల్యే నేని అన్నారు. ఇప్పటికైనా సబితా రెడ్డి స్పందించి బాధిత మహిళకు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బొయపల్లి రాఘువేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

### సొసైటీ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 19) ః ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి అన్నారు.చేవెళ్ల మోడల్ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ టేనావతి బదిలీపై వెళ్లడంతో గురువారం మోడల్ స్కూల్‌లో వీడ్కోలు సమావేశం నిర్వహించి సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదన్నారు. ప్రపంచంలో ఉన్న అన్ని వృత్తులకు మూలాధారం ఉపాధ్యాయులేనని కొనియాడారు. ఉపాధ్యాయుల విద్యాబోధనతో విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదుగుతారని తెలిపారు. ప్రతి వ్యక్తి జీవితంలో ఉపాధ్యాయులు, పాఠశాలలు మధుర జ్ఞాపకాలుగా మిగిలి ఉంటాయన్నారు. అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయుల సేవలను విద్యార్థులు, గ్రామస్థులు ఎల్లప్పుడు గుర్తుంచుకుంటారన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో నిర్మితమవుతుందన్నారు. భావిభారత పౌరులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ....11ఏళ్లు చేవెళ్ల మోడల్ స్కూల్‌లో విధులు నిర్వహించడం జరిగిందన్నారు. చేవెళ్ల ప్రజలు, రాజకీయ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు ఎంతో సహకరించారన్నారు. ఎక్కడ విధులు నిర్వర్తించిన చేవెళ్ల ప్రజలను గుర్తుంచుకుంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, స్కూల్ కమిటీ చైర్మెన్ యాలాల మహేశ్వర్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఆంజనేయులు, ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

# శాంతియుతంగా ఈద్ మిలాద్ ఉన్ నబీ

జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19):ఈద్ మిలాద్ ఉన్ నబి సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీలోని ముస్లిం సోదరులు పండుగను భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా జరుపుకున్నారు. మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ఆయన్ను స్మరించుకుంటూ జల్ పల్లి మున్సిపాలిటీ సాదాత్ నగర్ నుండి పహాడి షరీఫ్ దర్గా,పీలీ దర్గా నుండి షాహిన్ నగర్ వరకుముస్లిం సోదరులు ర్యాలీలు ప్రశాంతంగా నిర్వహించారు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మహేశ్వరం ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి, పహాడీ షరీఫ్, బాలాపూర్ ఇన్స్పెక్టర్లు గురువారెడ్డి, భూపతి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మతవల్లిలు, ముస్లిం సోదరులు, బాలాపూర్, పహాడిషరీఫ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.